
ఆంధ్రజ్యోతి





ఆటోమ్యుటేషన్‌కు అవాంతరాలు



- పట్టిపీడిస్తోన్న సాంకేతిక సమస్యలు
- పరిష్కారంపై అధికారుల్లో కొరవడిన స్పష్టత
- సీసీఎల్ఏ వద్దకు వెళ్లినా ఫలితం శూన్యం
- భూముల కన్వర్షన్‌కు యజమానుల తిప్పలు



గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): భూముల ఆటోమ్యుటేషన్‌లో సాంకేతిక సమస్య లు పట్టిపీడిస్తు న్నాయి. దీంతో పారిశ్రామిక అవసరాల కోసం వ్యవ సాయ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకున్న యజ మానులు వ్యవ సాయేతర భూములు(నాలా) చార్జీలు చెల్లించేం దుకు వీలు కావడం లేదు. దీంతో అనుకున్న పరిశ్రమలను పెట్టలేకపోతున్నారు. మరోవైపు రిజిస్ట్రే షన్, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదిక్షణలు చేస్తోన్నారు. కలెక్టరేట్‌లో కొద్దిమంది ఉన్నతాధికారులకు తప్ప రెవెన్యూలో ఎవ్వరికి దీని పై స్పష్టమైన అవగా హన లేకపోవడంతో భూము ల కన్వర్షన్ కోసం వాటి యజమానులు నానా తిప్ప లు పడుతున్నారు. మంగళ గిరిలో ఓ సంస్థ నలు గురు డైరెక్టర్ల పేర్లతో నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఆ సంస్థ రిజిస్ట్రేషన్ చేసుకోగా ఆటోమ్యుటేషన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో ఆ ఫరంలోని నలుగురు పేర్లతో నాలుగు ఎకరాల చొప్పున అడంగల్‌లో 16 ఎక రాలుగా నమోదైంది. వెబ్‌ల్యాండ్‌లోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో ఆ ఫరం డైరెక్టర్లు తొలుత రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సంప్రదించగా అక్కడి అధికారులు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ వద్దకు పంపించారు. అక్కడి అధికారులు ఈ సమస్య తమది కాదని సీసీ ఎల్ఏ(భూ పరిపాలన ముఖ్య కమిషనర్) కార్యాల యానికి పంపించారు. వారు తిరిగి తహసీల్దార్ వద్దకు వెళ్లమన్నారు. ఇలా ఇప్పటికే ఆరు నెలలకు పైగా సమ యం గడిచింది. ఇలా ఆటోమ్యుటేషన్ సక్రమంగా జర గక గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆందోళన అవసరం లేదు : డీఆర్వో

ఆటోమ్యుటేషన్‌లో సాంకేతిక సమస్యలు ఉన్నట్లు గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కే ఖాజావలి అంగీకరించారు. మీ-సేవలో దరఖాస్తు చేసుకునేట ప్పుడే ఖాతాదారులు అందరి పేర్లతో కలిపి కాకుండా ఎక్కడో ఒక చోట భూమి విస్తీర్ణాన్ని పేర్కొంటున్నారని, దీనివల్ల ఆటోమ్యుటేషన్ సరిగా జరగక ఆ ఫరంలో ఎంతమంది ఉంటే అందరి పేర్ల మీద భూమి ఉన్నట్లు అడంగల్, వెబ్‌ల్యాండ్‌లోకి ఎక్కుతున్నదన్నారు. ఈ విషయాన్ని సీసీఎల్ఏకి నివేదించామని, ప్రస్తుతానికి పూర్తి వివరాల తో తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే ఆర్డీవో ద్వారా జాయింట్ కలెక్టర్ లాగిన్‌కు వస్తుంద న్నారు. సవరణను చేసే అధికారం జేసీకి ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

పేదలకు.. తోడ్పాటు

రాజధాని అమరావతి పరిధిలో భూమిలేని పేదల కు ఆర్థిక భరోసా కల్పిం చేందుకు సీఆర్‌డీఏ సిద్ధ మైంది. గతంలో కూలి పనులతో జీవనం సాగిం చే ఎందరో పేదలు ఉపాధి లేక అల్లాడుతున్నారు. ఆర్థిక సమస్యలతో జీవ నం కనాకష్టంగా మారింది. వీరి సంక్షే మానికి రీ సెటిల్ మెంట్ యాక్షన్ ప్లాన్ (ఆర్‌ఏపీ)కు సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. కూలీల సొంతింటి కలను నెరవేర్చడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి కల్పనను మెరుగు పరచడంపై ప్రధానంగా దృష్టి సారించ నుంది. దీనికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హించనుంది. రాష్ట్ర ప్రభుత్వం తర పున భూమి లేని పేదల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది.

- ఆర్థిక భరోసాకు సీఆర్డీఏ ప్రణాళిక
- రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్‌కు శ్రీకారం
- రాజధానిలో భూమిలేని వారి సంక్షేమంపై దృష్టి
- పేదలకు సొంతిల్లు, విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు చర్యలు





(ఆంధ్రజ్యోతి, అమరావతి)

రాజధాని అమరావతిలో భూమి లేని పేదల కోసం రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్(ఆర్ఏపీ)కి సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. అమరావతి ఇంటి గ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఏఐయూడీపీ) కార్యక్రమంలో అంతర్భాగంగా రీసెటిల్‌మెంట్ పాలసీని రూపొందించిన సంగతి తెలిసిందే. ఇదేక్రమంలో భూమి లేని పేదల అభ్యున్నతి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రీసెటిల్ మెంట్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. రాజధానిలో భూమిలేని పేదలను హౌస్ హోల్డ్ సర్వే ద్వారా గుర్తిస్తారు. 2015, ఆ తర్వాత వార్షిక కౌలు వంటి వాటిని కూడా సమీక్షిస్తారు. రాజధానిలో అంతర్భాగంగా ఉన్న 29 గ్రామాల పరిధిలో భూమిలేని పేద లు జీవనోపాధిని కోల్పోతున్నారు. దీనిని దృష్టిలో (మిగతా 8వ పేజీలో)

బడ్జెట్‌లో కేటాయింపులు

2025-26 ఆర్థిక సంవత్సరానికి భూమిలేని రాజధాని పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.120.16 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఒక్క పెన్షన్లకే రూ.114 కోట్లు, సోషియో ఎకనమిక్ సర్వేకు రూ.50 లక్షలు, సోషల్ ఆడిట్‌కు రూ.15 లక్షలు, ఎన్‌జీవో నియామకానికి రూ.39 లక్షలు, స్టేక్ హోల్డర్ కన్సల్టేషన్స్‌కు రూ.10 లక్షలు, ఎస్‌ఏసీ సపోర్ట్‌కు రూ.5 కోట్లు, జాబ్‌మేళాల నిర్వహణకు రూ.2 లక్షలు చొప్పున బడ్జెట్ కేటాయించారు. భూమిలేని కార్మికుల డేటా కోసం సెప్టెంబరు 25 నాటికి సర్వే చేయాలని నిర్ణయించారు. చదువుకున్న పిల్లలకు స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ కోసం సంస్థల ఎంపికను అక్టోబరు, 2025 నాటికి పూర్తి చేయాలని, ప్రమాదకర పరిస్థి తుల్లో ఉన్న వారి కోసం సోషియో ఎకనమిక్ స్టడీని అక్టోబరు 2025కి పూర్తి చేయాలని భావిస్తున్నారు. ప్రతి నెలా జాబ్ మేళాలు నిర్వహించాలని, ప్రతి త్రైమాసికానికి ఒక సారి కమ్యూనిటీ కోఆర్డినేషన్ మీటింగ్స్ నిర్వహించాలని, ప్రతి వారం గ్రీవెన్స్ డేలను పెట్టి అర్జీలను స్వీకరించాలని నిర్ణయించారు.



సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, పాల్గొన్న కలెక్టర్ నాగలక్ష్మి, డీఆర్ఎం సుధేష్ణసేన్ తదితరులు

ఆర్వోబీ పనులు వేగవంతం చేయాలి

- ఇన్నర్‌రింగురోడ్డు, పలకలూరు బ్రిడ్జిలకు త్వరలో శంకుస్థాపన
- కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు(తూర్పు), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గుంటూరు పార్ల మెంట్ పరిధిలో చేపట్టిన ఆర్వోబీలను సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టులు, పీఎం అవాస్ యోజనపై శనివారం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో కలెక్టర్ నాగలక్ష్మి, డీఆర్ఎం సుధేష్ణసేన్, ఇతర ప్రజాప్రతినిధులతో పెమ్మసాని సమీక్షించారు. రూ.5 కోట్లతో చేపట్టిన గుంటూరు రైల్వేస్టేషన్‌ను ఆధునికీకరణ పనులను సమీక్షించారు. సమావేశం అనంతరం పెమ్మసాని మీడియాతో మాట్లాడారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణంలో రైల్వే నుంచి కొన్ని అనుమతులు రావాల్సి ఉందన్నారు. గుంటూరు - నంబూరు సెక్షన్‌లో ఇన్నర్‌రింగురోడ్డు, నల్లపాడు - బండారుపల్లి మధ్య పలకలూరు వద్ద ఆర్వోబీలు టెండర్ దశ పూర్తి చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. శ్యామలానగర్, సంజీవయ్యనగర్ బ్రిడ్జీల డీపీఆర్‌పై ఉన్న సాంకేతిక సమస్యలు పరిష్కరించి త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మూడు వంతెనల వద్ద డ్రెయినేజి సమస్య పరిష్కారానికి 90 ఇళ్లను ఎమ్మెల్యే సహకారంతో త్వరలో తొలగిస్తామన్నారు. పెదకాకాని గేటు ఆర్వోబీ ఇబ్బందులను పరిష్కరించి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఆ ఇళ్లల్లో ఉండేందుకు అనాసక్తి..

గత వైసీపీ ప్రభుత్వం నిర్మాణం చేసిన ఇళ్లల్లో ఉండేందుకు ప్రజలు ఆసక్తి చూపడంలేదని పెమ్మసాని తెలిపారు. గత ఐదేళ్లలో 13 వేలు ఇళ్ల నిర్మాణాలు జరిగితే అందులో కేవలం 300 ఇళ్లలో మాత్రమే లబ్ధిదారులు నివాసం ఉంటున్నారని తెలిపారు. ఊరికి దూరంగా నిర్మాణాలు చేపట్టడం, మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. లబ్ధిదారుల సమస్యలు తెలుసుకునేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్ సరిపోకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.50 వేల సాయంతో వాటిని మరింతగా సౌకర్యవంతంగా తీర్చిదిద్ది లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. సమీక్షలో ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్సీ చుక్కా ఏసురత్నం, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, గతి - శక్తి డిప్యూటీ సీఈ నోయల్, డీఆర్వో ఖాజావలి పాల్గొన్నారు.

డీఎస్సీలో.. సర్టిఫికేట్లు

- వైకల్యం లేకున్నా ఉన్నట్లు ధ్రువీకరణ
- కానిస్టేబుల్‌గా చేస్తూ బీపీఈడీ కోర్సు చేసినట్లు..
- సర్టిఫికెట్ల పరిశీలనలో వెలుగులోకి వస్తున్న బోగస్ పత్రాలు
- వీటిపై పూర్తిస్థాయిలో పరిశీలనకు విద్యాశాఖ సన్నాహాలు



సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థులు (పాతచిత్రం)

గుంటూరు(విద్య), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): వైకల్యం లేకపోయినా దివ్యాంగుల మని.. ప్రభుత్వం ఉద్యోగం చేస్తూ బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సు చేసినట్లు.. సర్టిఫికెట్లు సమర్పించి మెగా డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం కోసం కొందరు ప్రయత్నించారు. అయితే ఆయా బోగస్ పత్రాలను విద్యాశాఖ అధికారులు గుర్తించి వారి ప్రయత్నాలను అడ్డుకున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మెగా డీఎస్సీ ద్వారా వివిధ విభాగాల్లో దాదాపు 1600 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 28, 29 తేదీల్లో గుంటూరులోని ఏసీ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని విద్యాశాఖ నిర్వహించింది. ఈ క్రమంలో కొందరు అభ్యర్థుల బోగస్ బాగోతాలు వెలుగుచూశాయి. బోగస్ ధ్రువీకరణ పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలనకు విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. వైకల్యం లేకుండా ఉన్నట్లు చూపి ఆ విభాగంలో పోస్టులకు ఎంపికైన అభ్యర్థులపై విచారణ చేయాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాలో దాదాపు 50 మందికిపైగా వివిధ విభాగాల్లో వైకల్య విభా గంలో టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. వీరిలో ఎంతమంది బోగస్ సర్టిఫికెట్లు పెట్టారనేది దర్యాప్తులో వెల్లడికానున్నది.

అయితే ఉద్యోగం వద్దులే..

ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఓ స్టేషన్‌లో పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఓ అభ్యర్థి బీపీఈడీ పూర్తి చేసినట్లు డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్నాడు. పరీక్ష కూడా రాసి ఉత్తీర్ణత సాధించి బీపీఈడీ విభాగంలో పోస్టు దక్కించుకున్నాడు. అయితే కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ బీపీఈడీ కోర్సు చేయకూడదు. ఈ క్రమంలో ఉద్యోగం చేస్తూ ఆ కోర్సు ఎలా చేశావని డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలనలో అధికారులు ప్రశ్నించడంతో అతడు ఖంగుతిన్నాడు. తాను ఉద్యోగంలో చేరడం లేదంటూ విద్యాశాఖకు లేఖ సమర్పించి సర్టిఫికెట్ల పరిశీలన నుంచి అతడు తప్పుకున్నట్లు సమాచారం.

వైద్యుల పరిశీలనలో వెలుగులోకి..

అంగవైకల్యం లేకపోయినా కొందరు సర్టిఫికెట్లు తెచ్చుకున్నట్లు (మిగతా 8వ పేజీలో)

రూ.లక్షకు.. రూ.4 లక్షల బిల్లు

- అమరుల స్మరణంటూ దోచుకుంటారా? అధికారులపై ధ్వజమెత్తిన టీడీపీ కౌన్సిలర్లు

వాడివేడిగా తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



అక్రమ నిర్మాణాలపై చర్చలో వైసీపీ సభ్యులు చేసిన ఆరోపణలపై మండిపడుతున్న టీడీపీ కౌన్సిలర్ త్రిమూర్తి

తెనాలి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకునేందుకు చేపట్టిన కార్యక్రమంలోనూ రూ.లక్ష ఖర్చు పెట్టి రూ.4 లక్షలు దోచేస్తారా? తప్పుడు లెక్కలు చూపి ప్రజాధనం నొక్కేస్తారా.. అంటూ టీడీపీ కౌన్సిలర్లు నిలదీశారు. శనివారం తెనాలి మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన కౌన్సిల్ సమావేశమైంది. వివిధ అంశాలపై వాడివేడిగా సమావేశం జరిగింది. ఇటీవల రణరంగచౌక్ దగ్గర అమరవీరులను స్మరించుకునేలా జరిపిన కార్యక్రమానికి సంబంధించి రూ.లక్ష మాత్రమే ఖర్చుపెట్టి రూ.4 లక్షలు ఎందుకు రికార్డులో చూపించారని టీడీపీ కౌన్సిలర్లు దేసు యుగంధర్, మానసారెడ్డిలు ప్రశ్నించారు. 600 మందికిపైగా విద్యార్థులు వచ్చారని, అందువల్లే అంత ఖర్చయిందని అధికారులు వివరించగా కౌన్సిలర్లు మండిపడ్డారు. తాము మొదటి నుంచి చివరి వరకు ఉన్నామని, 100 మంది కూడా లేకపోతే, 600 మంది పాల్గొన్నారని ఎలా చెబుతారని మానసారెడ్డి నిలదీశారు. చివరకు అమరవీరులను స్మరించుకునే గొప్ప కార్యక్రమాన్ని కూడా ఇట్లా మీ మేతకు ఉపయోగించుకుంటారా అంటూ మండిపడ్డారు. అజెండాలోని మొదటి అంశం చదవడం తోనే మళ్లీ మిగిలిన కౌన్సిలర్లు అక్రమ నిర్మాణాలను ఎందుకు అడ్డుకోవడంలేదని అధికారులను ప్రశ్నించారు. చివరకు ఈ అంశంపై టీడీపీ, వైసీపీ కౌన్సిలర్లు వాదులాడుకున్నారు. మొదట వైసీపీ కౌన్సిలర్ అహ్మద్ బేగ్ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో వివక్షపై అధికారులను ప్రశ్నించారు. కొందరు ప్రజాప్రతినిధులు డబ్బులు అందుకున్నారని ఓ కౌన్సిలర్ ఆరోపించడంతో వైసీపీ సభ్యులపై టీడీపీ కౌన్సిలర్ త్రిమూర్తితో పాటు మరికొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. చైర్‌పర్సన్ జోక్యం చేసుకుని తమ ప్రభుత్వ సమయంలో అందరినీ సమానంగానే చూశామనడంతో టీడీపీ కౌన్సిలర్‌లు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరినీ వదల కుండా నగదు వసూలుచేసిన ఘనత మీ ప్రజాప్రతినిధులకే దక్కుతుందని, వసూళ్ల చరిత్ర జనం చెప్పుకుంటూనే ఉన్నారంటూ త్రిమూర్తి, యుగంధర్‌లు కేకలు వేశారు. అటు వైసీపీ కౌన్సిలర్లు కూడా లేచి కేకలు వేయడంతో గందరగోళం నెలకొంది. దీంతో చైర్‌పర్సన్ సమావేశాన్ని అరగంట వాయిదా వేశారు. ఆ తర్వాత సమావేశమైన సభ్యులు ఎజెండా ఊసెత్తకుండా సమస్యలు ఏకరవు పెట్టటం, వాదనలు, ప్రతివాదనలకే ప్రాధాన్యం ఇచ్చారు. రోడ్లపై గుంతలు, కుక్కల దాడి తదితరాలపై కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు, మరికొందరు అసహనం వ్యక్తం చేశారు. గంగానమ్మ గుడి దగ్గర స్థానికులు పల్లంలో ఉన్న రోడ్డుతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నా ఎందుకు వేయలేదని టీడీపీ కౌన్సిలర్ బ్రహ్మేశ్వరరావు అధికారులను ప్రశ్నించారు. చైర్‌పర్సన్ జోక్యం చేసుకుని ఎజెండాలోని అన్ని అంశాలను ఆమోదిస్తున్నట్లు ప్రకటించి సమావేశం ముగిసిందని ప్రకటించారు.

42 బార్లకు లాటరీ

- బార్ల కోసం మహిళలూ పోటీ
- త్వరలో 68 బార్లకు రీనోటిఫికేషన్

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 42 మద్యం బార్లకు సంబంధించి లాటరీ ప్రక్రియ పూర్తయింది. శనివారం కలెక్టరేట్‌లోని శంకరన్ కాన్ఫరెన్స్ హాల్లో జేసీ భార్గవ్ తేజ, డీఆర్వో ఖాజావలి, ఎక్సైజ్ డీసీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో లాటరీ నిర్వహించారు. జిల్లాలో ఓపెన్ క్యాటగిరిలో 110 బార్లకు, గౌడ సామాజిక వర్గానికి 10 బార్లకు ఈ నెల 18న దరఖాస్తుల ఆహ్వానించగా అంతంత మాత్రంగా స్పందన వచ్చింది. గౌడ సామాజిక వర్గానికి సంబంధించి 10 బార్లకు 73 దరఖాస్తులు వచ్చాయి. ఓపెన్ క్యాటగిరీలోని 110 బార్లకు 171 దరఖాస్తు వచ్చాయి. కాగా ఓపెన్ క్యాటగిరీలో 42, గౌడ సామాజిక వర్గానికి చెందిన 10 బార్లు లాటరీకి అర్హత పొందాయి. దరఖాస్తు చేసుకున్న వారి సమక్షంలో లాటరీ ప్రక్రియను అధికారులు నిర్వహించారు. మొదట వచ్చిన టోకెన్‌దారుడుకి బార్ లైసెన్స్ పొందినట్లుగా జేసీ ప్రకటించారు. అతడి వద్ద దరావత్ ఫీజు కట్టించుకుని బార్ కేటాయిస్తూ ఎక్సైజ్ అధికారులు లైసెన్స్ మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 52 బార్లకు శనివారం లైసెన్సులు జారీ చేసినట్లు అధికారుల తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్నా 68 బార్లకు త్వరలో రీనోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. బార్లకు మహిళలు కూడా దరఖాస్తు చేయగా వారు భర్తలతో కలిసి వచ్చి లాటరీ ప్రక్రియలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ జిల్లా అధికారి అరుణకుమారి, ఏఈఎస్ మారయ్యబాబు, సీఐలు లత, యశోధరాదేవి పాల్గొన్నారు.



బార్లకు లాటరీ తీస్తున్న జేసీ భార్గవ్‌తేజ, డీసీ శ్రీనివాసులు

జిల్లా నేతలకు పదవులు

- ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్, స్వచ్ఛ ఆంధ్ర, ఫారెస్ట్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్లుగా యడ్లపల్లి, భూలక్ష్మి, నాగేశ్వరరావు

8

2.2 కిలోల గంజాయి స్వాధీనం

మైనర్ సహా ఆరుగురి అరెస్టు

అవగాహనా లోపంతోనే పథకాలకు దూరం

- జిల్లా ప్రధాన న్యాయాధికారి సాయికల్యాణచక్రవర్తి





ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి సాయి కల్యాణచక్రవర్తి, హాజరైన మహిళలు

గుంటూరు(తూర్పు), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సరైన సమాచారం, అవగాహనా లోపంతో చాలామంది లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని జిల్లా ప్రధాన న్యాయాధికారి సాయికల్యాణచక్రవర్తి తెలిపారు. నల్సా పథకాలపై న్యూ మాడ్యూల్ లీగల్ క్యాంపు శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలోని శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిష్కరించదగిన కేసులను లోక్‌అదాలత్ ద్వారా రాజీ చేసుకుని సత్వరమే న్యాయం పొందవచ్చన్నారు. నాలుగో అదనపు జిల్లా న్యాయాధికారి శరత్‌బాబు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చేయూత ఇచ్చేందుకే నల్సా పథకాలను రూపొందించినట్లు చెప్పారు. ఉన్నతి స్కీం ద్వారా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన 108 మందికి లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. 1వ అదనపు జిల్లా న్యాయాధికారి సత్యవతి మాట్లాడుతూ అవగాహన లేకపోవడం, ఆర్థికపరమైన న్యాయ సేవలు అందకపోవడం చాలామంది నల్సా పథకానికి దూరమవుతున్నారన్నారు. సమావేశంలో ఎస్పీ సతీష్‌కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి ప్రసంగించారు. అనంతరం 108 మంది లబ్ధిదారులకు రూ.71 లక్షల ఆర్థిక సాయం, మహిళలకు ర్యాపిడో ఆటోలు, దివ్యాంగులకు ఫోన్లు, వీల్‌చైర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో షేక్ ఖాజావలి, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఇన్‌చార్జి ఏడీ దుర్గాబాయి, బార్ అధ్యక్షుడు శివ సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ఐదేళ్ల పబ్లిక్ పాలసీ కోర్సు దరఖాస్తు గడువు పొడిగింపు

పీజీ ప్రవేశాల సంచాలకులు ఆచార్య బ్రహ్మజీరావు



ఏఎన్‌యూ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 2025- 26 విద్యాసంవత్సరానికి ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఎం.ఏ పబ్లిక్ పాలసీ (బి.ఏ, ఎం.ఏ.) కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు గడువును అపరాధ రుసుం లేకుండా సెప్టెంబరు 6వ తేదీ వరకు పొడిగించి నట్లు పీజీ ప్రవేశాల సంచాలకుడు ఆచార్య బ్రహ్మజీరావు శనివారం తెలిపారు. రూ. 1000 అపరాధ రుసుముతో సెప్టెంబరు 9వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన చెప్పారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష అదే నెల 10వ తేదీన జరుగుతుందని ఆయన తెలిపారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీ సమన్వయంతో నిర్వహిస్తోన్న ఈ కోర్సును ఇంటర్మీడియట్ అనంతరం సివిల్ సర్వీసెస్ (యుపీఎస్‌సి)తో పాటు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. మరింత సమాచారం కోసం విద్యార్థులు 9030088685, 0863-2346138, 2346171 నంబర్లకుగానీ, ఏఎన్‌యూ వెబ్‌సైట్‌తో పాటు విశ్వవిద్యాలయంలోని తమ కార్యాలయంలో సంప్రదించాలని బ్రహ్మజీరావు పేర్కొన్నారు.

కృష్ణానదిలో మునిగి వ్యక్తి మృతి

అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. అమరావతికి చెందిన షేక్ సుభాని (37) తన భార్యకు టైఫాయిడ్ జ్వరం రావడంతో నెమలికల్లుకు తీసుకొచ్చి ప్రభుత్వాసుపత్రిలో చూపించాడు. అనంతరం ఆసుపత్రికి సమీపంలోని పుష్కర స్నానఘాట్ వద్దకు స్నానం చేసేందుకు వెళ్లాడు. అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది నదిలోకి దిగవద్దని హెచ్చరించగా దిగువన ఉన్న స్మశాన ఘాట్ వద్దకు వెళ్లి నదిలో దిగి ఈత కొడుతూ గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, మృతుడికి ఇద్దరు పిల్లలున్నారు.

పత్రికా ప్రకటన

డైరెక్టర్, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ పౌరుల సంక్షేమం, విజయవాడ మరియు డైరెక్టర్, సెకండరీ హెల్త్, ఆంధ్రప్రదేశ్, తాడేపల్లి వారి ఉత్తర్వుల ప్రకారము ఒప్పంద సేవల పద్ధతిన సెకండరీ హెల్త్, వైద్యశాలలు బాపట్ల, నరసరావుపేట (Drug De-Addiction) నందు పోస్టులు భర్తీ చేయుటకు గాను అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు జిల్లా వైద్యశాలల సమన్వయాధికారి, గుంటూరు వారు ది.03.09.2025 to 16.09.2025 వరకు ఆహ్వానించడమైనది. మరిన్ని వివరాలు http://guntur.ap.gov.in నందు పొందుపరచడమైనది.

సం/- జిల్లా వైద్యశాలల సమన్వయాధికారి,
సెకండరీ హెల్త్, గుంటూరు జిల్లా.

సాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీరు విడుదల



విజయపురిసౌత్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో శనివారం ప్రాజెక్టు అధికారులు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం 586.70 అడుగులుగా ఉందని, ఇది 303.94 టీఎంసీలకు సమానమని వారు చెప్పారు. కుడి కాలువ ద్వారా 8,529 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 4,881 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,617 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. 26 క్రస్ట్‌గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,01,604 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు మొత్తంగా 2,50,731 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. శ్రీశైలం నుంచి 2,50,731 క్యూసెక్కుల నీరు సాగర్ ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది.

పులిచింతల ప్రాజెక్టులో 39.21 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శనివారం 39.21 టీఎంసీల మేర నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి మరో 2,34,321 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు వచ్చి చేరుతోందని ఆయన చెప్పారు. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా 400 క్యూసెక్కులు, ఆరు గేట్ల ద్వారా 1,96,650 క్యూసెక్కులు, మొత్తంగా 2,13,650 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఏఈ రాజు తెలిపారు.

పులిచింతలకు 2,31,899 క్యూసెక్కులు విడుదల



16 గేట్ల స్పిల్‌వే ద్వారా విడుదలవుతున్న నీరు

రెంటచింతల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ నుంచి పులిచింతలకు 2,31,899 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేసినట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం చెప్పారు. టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 15 గేట్లను 3 మీటర్లు, 1 గేట్‌ను 1 మీటర్ మేర ఎత్తి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఎగువన ఉన్న సాగర్ నుంచి 2,35,117 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌కు వస్తోందని చెప్పారు. రిజర్వాయర్‌లో 74.57 మీటర్ల మేర నీరుందని ఇది 6.4550 టీఎంసీలకు సమానమని తెలిపారు. ప్రస్తుతం విద్యుదుత్పత్తి జరగడం లేదని వారు చెప్పారు.

రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలు ప్రారంభం



పోటీలు ప్రారంభించి క్యారమ్స్ ఆడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్పోర్ట్స్ సిటీ నిర్మించాలన్న ఆలోచనలో సీఎం చంద్రబాబునాయుడు ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. స్థానిక సీఆర్ క్లబ్‌లో రెండు రోజుల రాష్ట్ర రెండవ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. 26 జిల్లాల నుంచి వచ్చిన 170 మంది క్రీడాకారులను ఆయన అభినందించారు. క్యారమ్స్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మాల్దీవుల్లో 7వ క్యారమ్ ప్రపంచ కప్ స్విస్ లీగ్ ఈవెంట్‌కు ఎంపికైన సీహెచ్ జనార్దన్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్తిపాటి విజ్ఞప్తి మేరకు సీఆర్ క్లబ్ యాజమాన్యం జనార్దన్‌రెడ్డికి రూ. లక్ష ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. క్లబ్ ఉపాధ్యక్షుడు చెరుకూరి కాంతయ్య, కోశాధికారి మక్కెన నరసింహారావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, ఆంధ్ర రాష్ట్ర క్యారమ్ సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్కే అబ్దుల్ జలీల్, జిల్లా క్యారమ్ సంఘం అధ్యక్షుడు చల్లగుంట్ల అజయ్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వీ రమణమూర్తి, టోర్నమెంట్ అబ్జర్వర్ గద్దె వేణు, చీఫ్ రిఫరీ డాక్టర్ సాజిదా పాల్గొన్నారు. విజేతలకు ట్రోఫీలతో పాటు రూ.30 వేల నగదు బహుమతులు ప్రదానం చేస్తామని నిర్వాహకులు ప్రకటించారు.

అసైన్డ్ భూముల అర్జీలను జాగ్రత్తగా పరిష్కరించాలి

● సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు



సీఆర్‌డీఏ అధికారులతో సమావేశమైన కమిషనర్ కన్నబాబు

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజధాని అమరావతిలో భూసమీకరణ పథకం కింద రైతులిచ్చిన అసైన్డ్ భూముల అర్జీలను జాగ్రత్తగా పరిష్కరించాలని ఏపీసీఆర్‌డీఏ కమిషనర్ కె. కన్నబాబు అధికారులను ఆదేశించారు. శనివారం గుంటూరు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ తేజతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ, అసైన్డ్ భూముల పూర్వపరాలన్నింటినీ రికార్డులపరంగా పరిశీలన చేసి ప్రొసీడింగ్స్ జారీకి చర్యలు చేపట్టాలన్నారు. ఇతర పెండింగ్ అంశాలపై కూడా ఈ సందర్భంగా కమిషనర్ కన్నబాబు అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, గుంటూరు ఆర్‌డీవో కె. శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్ భోపాల్ నవోదయ

● ముగిసిన జాతీయ యోగా పోటీలు



ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన భోపాల్ రీజియన్ విద్యార్థులు

చిలకలూరిపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజుల పాటు జరిగిన నవోదయ విద్యాలయాల జాతీయ యోగా పోటీలు శనివారం ముగిశాయి. దేశంలోని 8 నవోదయ రీజియన్ల నుంచి 336 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో భోపాల్ నవోదయ విద్యార్థులు ప్రథమ స్థానంతో పాటు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు. హైదరాబాద్ రీజియన్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. జైపూర్ రీజియన్ విద్యార్థిని సోహన్ సుమన్ ఉత్తమ యోగిగా, భోపాల్ రీజియన్ విద్యార్థిని సమిష్టాదాస్ ఉత్తమ యోగినిగా నిలిచారు. ముగింపు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నవోదయ విద్యాలయ పూర్వ విద్యార్థి, తమిళనాడు ప్రభుత్వ సెక్రటరీ (ఐఏఎస్) రాఘవరావు మాట్లాడుతూ, విద్యార్థులకు లక్ష్యం బలంగా ఉండాలని, దాన్ని సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించాలని అన్నారు. జాతీయ సమైక్యతకు నవోదయ విద్యాలయాలు గొప్ప సాధనాలని చెప్పారు. తాను ఐఏఎస్ ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు ఉత్తర భారత విద్యార్థి ఒకరు "మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతం రాసుకుని" పాడుతూ ఉండడం చూశానని ఈ సందర్భంగా రాఘవరావు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా జవహర్ నవోదయ హైదరాబాదు రీజియన్ సహాయ కమిషనర్ డి. చక్రపాణి, విశ్రాంత సహాయ కమిషనర్ ప్రభాకర రెడ్డి, పూర్వ విద్యార్థి డాక్టర్ రాజశేఖర్, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, సాంబయ్య పాల్గొన్నారు. కాగా, ప్రిన్సిపాల్ నల్లూరి నరసింహారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

సెకండరీ వైద్యశాలల్లో.. ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు మెడికల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బాపట్ల, నరసరావుపేటలోని సెకండరీ ఆరోగ్య వైద్యశాలల్లో గల డ్రగ్ డీ ఎడిక్షన్ సెంటర్లలో ఒప్పంద సేవల పద్ధతిలో పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెకండరీ హెల్త్ జిల్లా వైద్యశాలల సమన్వయాధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ మూడో తేదీ నుంచి 16వ తేదీ లోపు పంపాలని చెప్పారు. పూర్తి వివరాల కోసం ప్రభుత్వ ఆరోగ్య వెబ్‌సైట్‌ను అభ్యర్థులు సందర్శించాలని ఆయన సూచించారు.

కాల్వలో ఈతకు వెళ్లి బాలుడి మృతి

దుగ్గిరాల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో ఈత కొట్టేందుకు వెళ్లి ఓ బాలుడు మృతి చెందాడు. రేవేంద్రపాడుకు చెందిన షేక్ ఇమ్రాన్ (13) స్థానిక జడ్పీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. శనివారం తోటి విద్యార్థులతో కలిసి ఈత కొట్టేందుకు బకింగ్‌హామ్ కాల్వకు వెళ్లాడు. కాల్వలో దిగిన ఇమ్రాన్‌కు ఈత రాకపోవడంతో మునిగి మృతి చెందాడు. గ్రామస్థులు గాలించి ఇమ్రాన్ మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వవైద్యశాలకు తరలించారు.

వివాహిత ఆత్మహత్య

మాచర్ల రూరల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య కారణాలతో ఉరివేసుకొని ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. మాచర్ల మండలంలోని జమ్మలమడకలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. జమ్మలమడక గ్రామానికి చెందిన కూరాకుల నాసరమ్మ (54) కొంతకాలంలో అనారోగ్యంతో బాధపడుతోంది. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న మాచర్ల రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పభుత్వాసుపత్రికి తరలించారు. కుమారుడు రామాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో బీహార్ కార్మికుడు మృతి

తెనాలి క్రైం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఖాజీపేటలో బీహార్‌కు చెందిన ఓ కార్మికుడు శనివారం మృతి చెందాడు. బిహార్‌కు చెందిన ఓంప్రకాష్ (41) కుటుంబం నాలుగు సంవత్సరాలుగా ఖాజీపేటలోని ఓ ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్‌లో పని చేస్తోంది. శనివారం మిషనరీ వద్ద పని చేస్తున్న సమయంలో ఓం ప్రకాశ్ విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. తోటి కార్మికులు తెనాలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందాడని డాక్టర్లు వెల్లడించారు. ఫ్యాక్టరీ వాచ్‌మెన్ చంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

రెండు పళ్ల విభాగంలో ప్రత్తిపాడు ఎడ్ల సత్తా

● హోరాహోరీగా కొనసాగుతున్న బండలాగుడు పోటీలు



రెండు పళ్ల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎద్దులు

ప్రత్తిపాడు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): నందమూరి తారక రామారావు మెమోరియల్ జాతీయ స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రత్తిపాడులో హోరాహోరీగా జరుగుతున్నాయి. రెండో రోజు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎద్దులు ఈ పోటీలలో పాల్గొన్నాయి. ఇందులో ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజియ్య చౌదరికి చెందిన ఒక ఎద్దు, ఇక్కుర్తి రావిపాడుకు చెందిన మనోజ్ చౌదరి ఎద్దుల జత 3,540.6 అడుగుల దూరం బండను లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. కడప జిల్లా పెదముడియం మండలం పాలూరు గ్రామానికి చెందిన వెంకట హేమలతారెడ్డి ఎద్దుల జత 3,356 అడుగుల దూరం బండను లాగి ద్వితీయ స్థానంలో నిలవగా, బాపట్ల జిల్లా కొల్లూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన లీలా సాయి మనోహర్ ఎద్దుల జత 3,192.8 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచింది. పల్నాడు జిల్లా అమరావతి మండలం జిడుగు గ్రామానికి చెందిన భూపన శ్రీనివాసరావు, బెల్లంకొండ మండలం మాచాయపాలెం గ్రామానికి చెందిన గౌరు కార్తికేయ ఎద్దుల జతలు 3,106 అడుగుల దూరం బండను లాగి ఐదో స్థానంలో నిలిచాయి. గెలిచిన ఎద్దుల యజమానులకు కమిటీ సభ్యులు నగదు బహుమతులను అందజేశారు.

నాలుగు పళ్ల విభాగంలో సత్యసాయి జిల్లా ముందంజ

నాలుగు పళ్ల విభాగంలో సత్యసాయి జిల్లా చెన్నకొత్తపల్లి మండలం, పుల్లేటి కొత్తపల్లికి చెందిన బచ్చుల భాస్కర రెడ్డి ఎద్దుల జత ప్రథమ స్థానంలో నిలవగా, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం, పొట్లపాడు గ్రామానికి చెందిన మేడిగం హర్షవర్ధన్ ఎద్దుల జత ద్వితీయ స్థానంలో, ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం బసన్నపల్లి గ్రామానికి చెందిన వెనిగండ్ల శ్రీనివాసరావు ఎద్దుల జత మూడో స్థానంలో నిలిచాయి. మొత్తం 14 జతలు పోటీలలో పాల్గొన్నాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	111, 119, 130
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

సుద్ధపల్లిలో ఇరు వర్గాల ఘర్షణ

● వినాయక నిమజ్జనం సందర్భంగా తలెత్తిన వివాదం
● పోలీసులతోపాటు పలువురికి గాయాలు

పొన్నూరుటౌన్ (చేబ్రోలు), ఆగస్టు30 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం సుద్ధపల్లిలో వినాయక నిమజ్జనం సందర్భంగా రెండు సామాజిక వర్గాల మధ్య తలెత్తిన వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. సుద్ధపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా రెండు సామాజిక వర్గాలు వారు వినాయక మండపాలను ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం రాత్రి ఈ రెండు సామాజిక వర్గాల వారు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డీజే ప్రదర్శనలో తమను కించపరిచేలా పాటలు వేశారని రెండో వర్గం వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. ఇది పెద్దదై ఇరు వర్గాల వారు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. సమాచారం అందుకున్న తెనాలి డీఎస్పీ జనార్ధన్ రావు పోలీసులతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ఇరు వర్గాలు వారు వినకుండా ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఓ వర్గం వారు క్యాట్‌బాల్‌తో గోలీలు విసరడంతో అవి తగిలి ఘర్షణను ఆపుతున్న పోలీసులకూ స్వల్ప గాయాలయ్యాయి. రిజర్వుడు పోలీస్ బలగాలు పెద్ద సంఖ్యలో గ్రామానికి చేరుకోవడంతో ఇరువర్గాలు నిరసనలు విరమించి వెళ్లిపోయాయి. పోలీసులు గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేబ్రోలు పోలీసులు తెలిపారు.

క్రమ పద్ధతిలో రోడ్లు, డివైడర్లు శుభ్రం : కమిషనర్


మొక్కలను పరిశీలిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన రోడ్ల వెంబడి క్రమ పద్ధతిలో సమగ్రంగా శుభ్రం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులు, శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం జీటీ రోడ్డు, నల్లపాడు, జేకేసీ కాలేజీ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించారు. అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య కార్మికులు రోడ్ల ప్రధాన రోడ్లను శుభ్రం చేసేప్పుడు తప్పనిసరిగా సెంట్రల్ డివైడర్ వెంబడి కూడా శుభ్రం చేయాలన్నారు. అనంతరం నల్లపాడు, జేకేసి రోడ్డులో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, నిర్దేశిత నిబంధనలు పాటించి నిర్మాణాలు చేపట్టాలన్నారు. అనధికార కట్టడాలపై కార్యదర్శులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

అనధికార లేఅవుట్లు క్రమబద్ధీకరించుకోవాలి

గుంటూరు నగరంలో అనధికారిక లేఅవుట్లు, ప్లాట్ల యజమానులు రెగ్యులరైజ్ చేయించుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. అక్టోబర్ 24వ తేదీ లోపు భూములను క్రమబద్ధీకరించకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మిషన్ గ్రీన్ గుంటూరు.. 5 లక్షల మొక్కలు లక్ష్యం

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా ఎండ్ టు ఎండ్ రోడ్ల నిర్మాణం, మిషన్ గ్రీన్ గుంటూరు ద్వారా పచ్చదనం పెంపు వంటి చర్యలు తీసుకుంటుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నేషనల్ ఎయిర్ క్లీన్ ప్రోగ్రాం (ఎన్.క్యాప్)లో భాగంగా నగరంలో చేపట్టాల్సిన అంశాలపై వివిధ శాఖల అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మిషన గ్రీన్ గుంటూరులో భాగంగా దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. నగర పరిధిలోని ఆర్అండ్‌బీ రోడ్లను కూడా జీఎంసీకి కేటాయించాలని కౌన్సిల్లో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. ప్రొఫెసర్ బాల ప్రసాద్ సూచనల మేరకు గుంటూరు నగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దుకోవడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. జీఎంసీ ఇన్‌చార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ప్రొఫెసర్ బాలప్రసాద్(ఆంధ్రా యూనివర్సిటీ), డీఎఫ్ఓ హిమశైలజ, జిల్లా పరిశ్రమల శాఖ డీడీ మధుసూధన్ రెడ్డి, ఇంచార్జి డీఎస్ఓ కె.శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆయురారోగ్యాలతో విశ్రాంత ఉద్యోగులు జీవించాలి

గుంటూరుకార్పొరేషన్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థలో సుదీర్ఘ కాలం పాటు సేవలందించి నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులు భవిష్యత్‌లో ఆయురారోగ్యాలతో జీవించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు ఆకాక్షించారు. శనివారం కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్‌గా పుష్పాల పద్మనాభరావు, డీపీఓ ఎంవీబీ స్వామి, రికార్డ్ అసిస్టెంట్ చేబ్రోలు భాస్కరరావు ఉద్యోగ విరమణ నేపథ్యంలో వారికి వీడ్కోలు సభ నిర్వహించారు. అనంతరం వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి. వెంకటకృష్ణయ్య, ఇంచార్జ్ ఎస్ఈ సుందర్రామి రెడ్డి, మేనేజర్ బాలాజీ బాషా, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐలకు సన్మానం

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ విరమణ చేసిన పాత గుంటూరు ఎస్ఐ బి.మధుసూదన్‌రావు, ఏఆర్ ఎస్ఐ షేక్ ఇబ్రహీంను శనివారం ఘనంగా సత్కరించారు. వీరిద్దరూ 1983లో ఉమ్మడి గుంటూరు పోలీస్ విభాగంలో కానిస్టేబుళ్లుగా చేరి ఎస్ఐలుగా పదోన్నతి పొంది సుమారు 42 ఏళ్లపాటు పోలీస్ శాఖలో సేవలందించారు. గౌరవప్రదంగా ఉద్యోగ విరమణ పొందినందుకు వారి సేవలను జిల్లా అదనపు ఎస్పీ రమణమూర్తి ప్రశంసించారు. పోలీస్ అధికారులు, అసోసియేషన్ సభ్యులతో కలిసి ఇద్దరు ఎస్ఐలను ఘనంగా సన్మానించారు. ఎస్పీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, సురేష్, శివరామ కృష్ణ, పోలీస్ అసోసియేషన్ సభ్యులు షైలా సాంబశివరావు, హుస్సేన్, లక్ష్మణ్, రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దళవాయి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఒకే రోజు పదవి విరమణ చేసిన వైద్య దంపతులకు...

గుంటూరు మెడికల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో పని చేస్తున్న ఆర్థోపెడిక్ వైద్య విభాగాధిపతి డాక్టర్ వీవీ నారాయణరావు, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ బి.శైలజ శనివారం ఉద్యోగ విరమణ చేశారు. భార్యభర్తలైన వీరిద్దరూ ఒకే రోజు ఉద్యోగ విరమణ చేయడం విశేషం. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో వైద్యుల సంఘం తరఫున వీరిని ఘనంగా సన్మానించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారి తదితరులు డాక్టర్ నారాయణరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్థోపెడిక్ సర్జన్లు జి.వరప్రసాద్, ఎం ప్రశాంత్, కృష్ణప్రసాద్, హనుమంతరావు, వై.లక్ష్మణస్వామి, దక్షిణామూర్తి, జె.నరేష్‌బాబుతో పాటు వైద్యుల సంఘం ప్రతినిధి ఇంజేటి బాబ్జీ శ్యామ్‌కుమార్, నారాయణరావు దంపతులకు శాలువా కప్పి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు.

జేకేసీ విద్యార్థుల శాంతి ర్యాలీ

గుంటూరు (విద్య)ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక జేకేసీ కళాశాల ఎక్స్టెన్షన్ యాక్టివిటీస్, ఎన్ఎస్ఎస్, మానవతా సేవా సమితి ఆధ్వర్యంలో శని వారం శాంతి ర్యాలీ నిర్వహిం చారు. రింగు రోడ్డులోని కళా శాల నుంచి రిలయన్స్ ట్రెండ్ వరకు నిర్వహించిన విద్యా ర్థులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం, వృక్షో రక్షతి రక్షిత ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అనే తదితర నినాదాలతో కూడిన ప్లకా ర్డులు పట్టుకొని నినాదాలు చేశారు. అనంతరం కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు నాగ సుశీల విద్యార్థులతో ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.గోపిచంద్, వైస్ ప్రిన్సిపల్ కె.సాంబశివరావు ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లుల చెల్లింపునకు ప్రత్యేక కౌంటర్లు

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): నెలాఖరు సందర్భంగా ఆదివారం శెలవుదినం అయినప్పటికీ విద్యుత్ బిల్లులు చెల్లించేలా గుంటూరు సర్కిల్ పరిధిలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్టు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అత్యుత్తమ సేవలే లక్ష్యం

● పలు ప్రాజెక్టులపై కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని సమీక్ష


సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, పక్కన కలెక్టర్, ఎమ్మెల్యే నసీర్, కమిషనర్

గుంటూరుకార్పొరేషన్,ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగర ప్రజలకు అధునాతన వసతులు, అత్యుత్తమ సేవలే లక్ష్యంగా చేపట్టిన ప్రాజెక్టులను త్వరితగతిన కార్యాచరణలోకి తీసుకురావడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషిచేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని శంకరన్ మినీ హాల్లో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జీఎంసీ మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎంఎల్సీ చంద్రగిరి ఏసురత్నం, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహ్మద్ నసీర్, హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబుతో కలసి జీఎంసీ పరిధిలో చేపట్టనున్న పీవీకే నాయుడు మార్కెట్, స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్ట్, గ్రీన్ బెల్ట్ పెంపు వంటి ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత నగర కమిషనర్ శ్రీనివాసులు ఆయా ప్రాజెక్టులను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరు నగరానికి తలమానికంగా పీవీకే నాయుడు మార్కెట్ డిజైన్ ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యాపారులు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాలను, సూచనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రధానంగా పార్కింగ్ ఏరియా, ఎక్కువగా షాపులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్ట్ నగరంలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక ఉన్నతికి దోహదపడేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో డిజైన్ చేయాలన్నారు. అలాగే గుంటూరు నగరాన్ని ఆహ్లాదకరమైన, పచ్చదనంతో తీర్చిదిద్దడానికి అనుగుణంగా గ్రీన్ బెల్ట్ పెంపు ఉండాలన్నారు. వారం రోజుల్లో ప్రస్తుతం రోడ్ల డివైడర్ల వెంబడి ఉన్న మొక్కలను ట్రిమ్మింగ్ చేయాలన్నారు. నూతనంగా అందుబాటులోకి వచ్చిన పాట్ హోల్స్ మరమ్మతుల యంత్రం ద్వారా నగరంలోని రోడ్లపై గుంతలను యుద్ధ ప్రాతిపదికన సరిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం మిషన్ గ్రీన్ గుంటూరు కాన్సెప్ట్‌పై అందిన లోగోల్లో ఉత్తమ లోగో డిజైన్‌గా ఎంపికైన టి.శ్రీకృష్ణకు రూ.25 వేల నగదు బహుమతి అందించి, లోగోని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ ఖాజావలి, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్ మక్కెన, వేదికపై సీఈవో

ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

● డీసీసీబీ చైర్మన్ మక్కెన

గుంటూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): బ్యాంకులో ఉద్యోగులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఇటీవల బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్, స్టాఫ్ అసిస్టెంట్ లుగా ఎంపికైన ఉద్యోగులకు గుంటూరు బ్రాడీపేటలోని ఎన్‌టీఆర్ సహకార భవన్‌లో శనివారం శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ మక్కెన మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధిలో ఉద్యోగులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో సీహెచ్ అజయ్‌కిషోర్, జీఎం కృష్ణవేణి తదితరులున్నారు.

నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు కీలకం


మాట్లాడుతున్న పూర్ణచంద్రరావు

గుంటూరు(విద్య),ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): నిర్మాణాల విషయంలో భద్రత ప్రమాణాలు ఎంతో కీలకమని స్ట్రక్చరల్ డిజైన్ ఇంజనీర్ డి.పూర్ణచంద్రరావు అన్నారు. శనివారం చౌడవరంలోని ఆర్వీఆర్అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో 'రీచింగ్ న్యూ హైట్స్ అఫ్ హై -రైజ్ బిల్డింగ్స్ ఇన్ ది డిజిటల్ ఎరా' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. కృత్రిమ మేధ, బిగ్ డేటా, డ్రోన్ టెక్నాలజీ, వంటి ఆధునిక సాంకేతికతల వినియోగంతో హై-రైజ్ భవనాల రూపకల్పనలో కొత్త విప్లవం చోటుచేసుకుంటోందని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం స్మార్ట్, సస్టైనబుల్, డిజిటల్ ఆధారిత నగరాల నిర్మాణం అవసరమని, ఇంజనీరింగ్ విద్యార్థులు ఆ దిశగా కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చేయాలని అన్నారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా భూసురపల్లి ఆదిశేషయ్య పురస్కార ప్రదానం

గుంటూరు(తూర్పు), ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య కళావేదికపై ప్రముఖ డోలు విద్వాంసులు భూసురపల్లి ఆదిశేషయ్య పురస్కార సభ శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా రైతు సాధికార సంస్థ సీఈవో రామారావు, టాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, దేవస్థానం అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య, సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్, గాయత్రి మహిళా సంగీత విద్మండలి ప్రధాన కార్యదర్శి ఎంవై శేషరాణి పాల్గొన్నారు. భూసురపల్లి ఆదిశేషయ్య కళా పురస్కారంను ప్రముఖ నాట్యాచార్యులు డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యంకు ప్రదానం చేశారు. అనంతరం శ్రీ సాయి మంజీరా కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ సద్గురు త్యాగరాజ స్వామి విరచిత నౌకా చరిత్ర యక్షగాన ప్రదర్శన వీక్షకులను అలరించింది. సభకు సాహితీ వేత్త మోదుగుల రవికృష్ణ అధ్యక్షత వహించగా, సాహితివేత్తలు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం ముగింపు

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. వ్యావహారిక భాషా పితామహుడైన గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పాఠశాల కమిటీ సెక్రటరీ, కరెస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల ఉపన్యాసాలు, పాటలు, కవితలతో అలరించారు. బహుమతి ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఆంగ్ల భాష నేర్చుకోవడం తప్పనిసరి అయినప్పటికీ, మాతృ భాష కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, కోరారు. మాతృమూర్తి ని ఎంత ప్రేమిస్తామో మన మాతృ భాషను కూడా అంత ప్రేమించాలని తెలిపారు. చిన్నారులు వివిధ ప్రముఖ తెలుగు కవుల వేషాధారణలతో అలరించారు. పాఠశాల పాలక వర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ళ కృష్ణవేణి, ప్రిన్సిపాల్ దోసకాయల దుర్గాశ్యామ్, ప్రైమరీ కోఆర్డినేటర్ దిల్ జహాన్, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ టి. శ్రీదేవి, ఇంచార్జి కె. హరి ప్రియ, తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు(విద్య),ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మహిళా డిగ్రీలో అతిథి అధ్యాపక (గెస్ట్ ఫ్యాకల్టీ) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వీఆర్ జ్యోత్స్నకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు హోమ్‌సైన్స్‌లో 55 శాతంపైన మార్కులు సాధించి ఉండాలని, నెట్, సెట్, పీహెచ్‌డీ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. 3వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు.

10 నుంచి 'ఈషా' ఇన్నర్ ఇంజనీరింగ్

గుంటూరు(తూర్పు), ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక టీజేపీఎస్ కళాశాలలో సెప్టెంబరు 10 నుంచి 16వ తేదీ వరకు ఇన్నర్ ఇంజనీరింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్టు ఫౌండేషన్ వలంటీర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్నర్ ఇంజనీరింగ్‌లో సులభమైన యోగా సాధనలు, తరగతులు, సద్గుర సూచనలతో రూపొందించిన ప్రక్రియలు ఉంటాయని పేర్కొన్నారు. మొదటి రోజు ఉచిత పరిచయ కార్యక్రమం ఉంటుందని, ఆసక్తి గల్గిన వారు 78427 53286, 99493 12299 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

అలరించిన భక్తి సంగీత విభావరి

గుంటూరు(తూర్పు), ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): స్థానిక నల్ల చెరువు 6వ లైన్‌లో వినాయక చవితి పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద స్వరరాగ సుధా ఆధ్వర్యంలో జరిగిన భక్తి సంగీత విభావరి ఆకట్టుకుంది. గాయకులు కేవీ సాయిబాబా శర్మ, కృష్ణకుమారి, సోమశేఖర్ పలు భక్తి గీతాలు శ్రావ్యంగా ఆలపించారు. అనంతరం కళాకారులను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఉద్యోగుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేయాలి

గుంటూరు(తూర్పు), ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా కోరారు. స్థానిక అంకమ్మ నగర్‌లోని సంఘ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు బకాయిల చెల్లింపులను వేగవంతం చేయాలన్నారు. 12 వేతన సవరణ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా నేటి వరకు ఐఆర్, డీఏలు అందలేదన్నారు. ఉద్యోగుల సమస్యలను ఈ ప్రభుత్వం ప్రాధాన్యత అంశంగా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం ఆధ్వర్యంలో "రండి... టీ తాగుదాం" అనే వినూత్న కార్యక్ర మాన్ని చేపట్టి ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నట్టు తెలి పారు. లక్ష్మీనారాయణ, కరీముల్లా షాఖాద్రి. వై.నాగేశ్వరరావు, కోటా సాహె బ్, నాగేశ్వరరావు, బి.ఈశ్వరప్రసాదు, పెదరత్తయ్య, నాగారాజు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఫుట్ పాత్ మీద కూర్చున్నా.. పొట్ట కొడతారా

● స్టాంపు వెండర్లు, డాక్యుమెంట్ రైటర్ల నిరసన


నిరసన తెలియజేస్తున్న స్టాంపు వెండర్లు, డాక్యుమెంట్ రైటర్లు

గుంటూరు,ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఫుట్‌పాత్‌పై స్టాంపులు విక్రయించుకుంటూ, డాక్యుమెంట్లు రాసుకుంటూ జీవనం సాగిస్తున్న తమను ఆక్రమణల పేరుతో బలవంతంగా తొలగించి.. పొట్ట కొట్టడం దారుణమని స్టాంపు వెండర్లు, డాక్యుమెంట్ రైటర్లు నిరసన వ్యక్తం చేశారు. శనివారం నగరపాలక సంస్థ ఆక్రమణల నిర్మూలన దళం వాహనం ఫుట్‌పాత్‌పై ఉన్న స్టాంప్ వెండర్లు, డాక్యుమెట్ రైటర్లను ఖాళీ చేయించారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్కడే సాయంత్రం వరకు ఉండి మళ్లీ వారు అక్కడికి రాకుండా చూశారు. ఈ సందర్భంగా స్టాంపు వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, టీడీపీ నాయకుడు షేక్ రషీద్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య లేకుండా, ఇతరులకు ఇబ్బంది కలుగకుండా సంవత్సరాలుగా ఇక్కడ జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. కానీ, నగరపాలక సంస్థ అధికారులు తమను ఇక్కడ నుంచి ఖాళీ చేయించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు.

గుమస్తాల కుటుంబాలకు చేయూత


నగదు, బియ్యం, నిత్యావసరాలు అందజేస్తున్న కార్యదర్శి చంద్రిక, సంస్థ సభ్యులు

గుంటూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): మిర్చి యార్డులో పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన గుమస్తాల కుటుంబాలకు స్నేహ హస్తం స్వచ్ఛంద సంస్థ చేయూత అందించింది. మొత్తం 8 కుటుంబాలకు రూ. 4 లక్షల నగదు, 8 క్వింటాల బియ్యం, రెండు క్వింటాల సరుకులు పంపిణీ చేసి వారి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మిర్చి యార్డులో శనివారం యార్డు కార్యదర్శి చంద్రిక వాటిని అందజేశారు. అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ మృతి చెందిన గుమస్తాల కుటుంబాలకు స్నేహ హస్తం సభ్యులు అండగా నిలవడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. స్నేహ హస్తం సంస్థ అధ్యక్షుడు కంది అర్జున్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తెలుగు మారుతీప్రసాద్, ఉపాధ్యక్షులు వెలమూరి సంజీవకుమార్, శిరసాని వెంకటరావు, కావటి వంశీకృష్ణ, గ్రంధి నటరాజకుమార్, ముప్వల ప్రతాప్‌కుమార్, గౌరవ సలహాదారులు పి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు క్రికెట్ జిల్లా జట్ల ఎంపికలు

గుంటూరు(తూర్పు), ఆగస్టు 30(ఆం ధ్రజ్యోతి): స్థానిక పిచుకల మైదానంలో జీడీసీఏ ఆధ్వర్యంలో ఆదివారం, సెప్టెంబరు 7న రెండు రోజుల పాటు అండర్-14 విభాగంలో క్రికెట్ జిల్లా జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు త్రీ కమిటీ సభ్యులు వి.మనోజ్‌సాయి, మహితి శంకర్, సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2011 తరువాత పుట్టిన వారు అర్హులన్నారు. ఒరిజనల్ జనన ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డుతో ఎంపికల్లో పాల్గొనాలని తెలిపారు.

తూర్పు నియోజకవర్గానికి 99 వేల స్మార్ట్ రైస్ కార్డులు

● తూర్పు ఎమ్మెల్యే నసీర్


రైస్ కార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు స్మార్ట్ రైస్ కార్డుల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నియోజకవర్గానికి మంజూరైన రైస్ కార్డులను శనివారం ఆయన తన కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి 99,061 రైస్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. వీటిని రేషన్ దుకాణాల వద్ద డీలర్లు, సచివాల సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేయబోతున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే నిరుపేదలకు రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ తహసీల్దార్ సుభాని, సివిల్ సప్లయీస్ డీటీ భాస్కర్ పాల్గొన్నారు. అలాగే వినాయక చవితి పందిళ్లకు చలానా లేకుండా చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నియోజకవర్గంలో వినాయక చవితి మండపాలను ఆయన దర్శించుకున్నారు.

గ్రంథాలయంలో జరుగుతున్న రీడింగ్‌రూమ్ పనులు





మహోన్నతంగా మోడల్ లైబ్రరీ

రూ 1.30 కోట్ల వ్యయంతో మౌలికవసతుల కల్పన

యువత శిక్షణ కోసం స్టడీసర్కిల్, డిజిటల్ లైబ్రరీ

మంగళగిరి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు...ఆధునిక దేవాలయాలని నానుడి...ఆ సంగతేమో కానీ...తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో యువత పోటీ పరీక్షలలో రాణించి మెరుగైన...స్థిరమైన జీవనోపాధిని పొందాలన్నది మంత్రి నారా లోకేశ్ అభిమతం. అందుకే మంగళగిరిలో వున్న శాఖా గ్రంథాలయాన్ని పోటీ పరీక్షలకు పనికొచ్చే గొప్ప విజ్ఞాన భాండాగారంగా తీర్చిదిద్దే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ లక్ష్యసాధన కోసం దీనిని రూ1.30 కోట్ల వ్యయంతో ఆదర్శ గ్రంథాలయంగా అభివృద్ధి చేయిస్తున్నారు. అవసరమైతే మరిన్ని నిధులను వెచ్చించి అయినా విద్యార్థులు, యువతకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వనరులను సైతం గ్రంథాలయంలో అందుబాటులోకి తెచ్చేందుకు లోకేశ్ సిద్ధంగా వున్నారు. స్థానిక శాసనసభ్యునిగా తనవంతు సహకారాన్ని, చేయూతను వారికి అందించాలన్న లక్ష్యసాధనలో భాగంగానే మోడల్ లైబ్రరీ స్థాపనకు శ్రీకారం చుట్టారు. నగరంలోని పానకాలస్వామి మెట్ల మార్గం వెంబడి శివాలయానికి ఉత్తరంగా సుమారు 30 సెంట్ల విస్తీర్ణంలో శాఖా గ్రంథాలయం వుంది. దీనిని 1993లో అప్పటి శాసనసభ్యుడు, స్వర్గీయ గోలి వీరాంజనేయులు కృషితో నిర్మించగా, నాటి ఉన్నత విద్యాశాఖ మంత్రి పాటి రాజం ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ గ్రంథాలయం బాగోగులపై ఎవరూ సరిగ్గా దృష్టి పెట్టలేదు. దీంతో గ్రంథాలయంలో సమస్యలు పేరుకుపోయాయి.

రాష్ట్ర విభజనానంతరం 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం 2017-19 పీరియడ్‌లో దీనిని జీ+1 భవన సముదాయంగా అభివృద్ధి చేసి రాష్ట్రగ్రంథాలయ శాఖను ఏర్పాటు చేసింది. అయితే 2024 ఎన్నికల్లో మంగళగిరి నుంచి విజయం సాధించిన నారా లోకేశ్ మంగళగిరిలో ఓ మోడల్ లైబ్రరీని ఏర్పాటు చేయాలని నిర్ణయించి రూ 1.30 కోట్ల వ్యయంతో ప్రస్తుత శాఖా గ్రంథాలయాన్ని అన్నీ రకాల మౌలిక సదుపాయాలతో ఆధునీకరిస్తున్నారు. గ్రౌండులో వున్న భవన సముదాయాన్ని విద్యార్థులు, స్థానికులకు ఉపకరించేవిధంగా వివిధరకాల పుస్తకాలతో కూడిన సాధారణ గ్రంథాలయంగా అభివృద్ధి చేయిస్తున్నారు. పై అంతస్తులో స్టడీసర్కిల్, డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తెస్తున్నారు. అంటే పై అంతస్తు అంతా పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతకు అవసరమయ్యే అన్నీ రకాల పుస్తకాలతో కూడిన డిజిటల్ లైబ్రరీ వుంటుంది. దీంతోపాటు ఆన్‌లైన శిక్షణ తరగతులకు హాజరయ్యేలా తగిన సదుపాయాలను కల్పిస్తున్నారు. ఇందుకోసం 25వరకు కంప్యూటర్లు, డిజిటల్ స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే మొత్తం లైబ్రరీలో అన్నీ గదులకు ఏసీ సౌకర్యాన్ని అందించే విధంగా సన్నాహాలను చేస్తున్నారు. వచ్చే సెప్టెంబరు మాసంలో ఈ మోడల్ లైబ్రరీని ప్రారంభించాలన్న లక్ష్యంతో పనులను వేగంగా సాగుతున్నాయి.



ఆధునీకరిస్తున్న మంగళగిరి శాఖా గ్రంథాలయం

స్త్రీ శక్తికి సన్నాహాలు

రేపు పిడుగురాళ్లలో ఎమ్మెల్యే యరపతినేని ఆధ్వర్యంలో..

● **హాజరుకానున్న 30 వేల మంది మహిళలు**

● **ముఖ్యఅతిథులుగా హోంమంత్రి అనిత**



పిడుగురాళ్ల జానపాడు రోడ్డులో స్త్రీ శక్తి మహాసభ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

పిడుగురాళ్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మహిళల కోసం కూటమి ప్రభుత్వం ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం విజయోత్సవ సభను నిర్వహించేందుకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సన్నద్ధమయ్యారు. సోమవారం పిడుగురాళ్ల జానపాడు రోడ్డులో 30 వేల మందికి పైగా మహిళలతో ఈ కార్యక్రమం జరగనుంది.

సెప్టెంబరు 1వ తేదీనే ఎందుకంటే..

విభజన సమయంలో రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు ఆత్మగౌరవ పర్యటనను యరపతినేని భరోసాతో గురజాల నియోజకవర్గం పొందుగల నుంచి ప్రారంభించారు. అప్పుడు ఎమ్మెల్యే యరపతినేని ఆధ్వర్యంలో సుమారు లక్ష మందికి పైగా పార్టీ శ్రేణులు కదం తొక్కారు. ఆనాటి ఉత్సాహంతో చంద్రబాబు రాష్ట్రం అంతటా ఆత్మగౌరవ యాత్ర కొనసాగించడంతో 2014లో మరలా రాష్ట్రంలో టీడీపీ జెండా రెపరెపలాడింది. అందుకే సెప్టెంబరు 1ని అటు చంద్రబాబు, ఇటు ఎమ్మెల్యే యరపతినేని ప్రత్యేకమైన రోజుగా భావిస్తారు. గత అసెంబ్లీ సమావేశాలలోను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఆనాడు యరపతినేని చూపిన చొరవతోనే తాను ఆత్మగౌరవయాత్ర కొనసాగించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సెప్టెంబరు 1 తనకు ఎంతో ప్రత్యేకమైన రోజు కావడంతోనే అదే రోజున యరపతినేని స్త్రీ శక్తి విజయోత్సవ సభను చేయతలపెట్టారు. గత ఎన్నికలకు ముందు టీడీపీ యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్లలో సుమారు 70 వేల మందికి పైగా పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే యరపతినేని పెద్ద బహిరంగసభను నిర్వహించారు. ఆనాడు యువగళం సభ విజయవంతం అయిన ప్రాంతంలోనే ఇప్పుడు స్త్రీ శక్తి సభ జరగనుంది.

సభకు ముఖ్య అతిథిగా హోంమంత్రి

పిడుగురాళ్లలో సోమవారం జరుగనున్న స్త్రీశక్తి విజయోత్సవ సభకు ఎమ్మెల్యే యరపతినేని వినూత్నంగా ఆలోచన చేశారు. సభా వేదికపై ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, గుంటూరు-2 ఎమ్మెల్యే గల్లా మాధవితో పాటు పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, పార్టీ పదవు లున్న మహిళలకు స్థానం కల్పించనున్నారు. సభకు నియోజక వర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి మహిళామణులే అత్యధికంగా రావాలని ఎమ్మెల్యే యరపతినేని పిలుపునివ్వ డంతో మహిళలు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.

పేదలకు.. తోడ్పాటు

(5వ పేజీ తరువాయి)

పెట్టుకుని రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నారు. రాజధాని అమరావతిలో మార్చి, 2015లో నిర్వహించిన సోషియో ఎకనమిక్ సర్వే అనంతరం 2018 నాటికి అప్‌డేట్ చేసిన ప్రకారం 21,530 మంది భూమిలేని పేదలు ఉన్నారు. అనూహ్యంగా ఫిబ్రవరి 1, 2025 నాటికి భూ మిలేని పేదలు 17,164గా తేలారు. వీరిలో 857 భూమిలేని కుటుంబాలు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను అందుకుంటున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కార్యక్రమాలు కూడా భూమిలేని పేదలకు ఉపాధి అవకాశాలను కల్పించాయి. పదేళ్లపాటు నెలకు రూ.2,500 చొప్పున పెన్షన్ అందిస్తోంది. ఆ తర్వాత రూ.5 వేలకు పెంచింది. 2015-16లో రూ.58.41 కోట్ల పెన్షన్లు ఇవ్వగా, 2024-25 నాటికి రూ.94.51 కోట్ల మేర పెన్షన్లు ఇచ్చారు. ఈ పదేళ్లలో రూ.631.51 కోట్లను పెన్షన్‌గా ఇచ్చారు. ఇల్లులేని వారి కోసం గృహ నిర్మాణ పథకాన్ని చేపట్టింది. టిడ్కో ఇళ్ల నిర్మాణంలో భాగంగా రాజధాని అమరావతిలోని అనంతవరం, దొండపాడు, తుళ్లూరు, ఐనవోలు, మందడం, నిడమర్రు, నవులూరు, పెనుమాక గ్రామాల్లో 44.5 ఎకరాల విస్తీర్ణంలో 5,024 ఫ్లాట్లతో కూడిన గృహ నిర్మాణాన్ని తలపెట్టింది. ఏడాది మొత్తం ఉపాధి హామీ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి వీలుగా రూ.25 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను కూడా అందిస్తున్నారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ద్వారా వారి జీవనోపాధికి బాటలు వేస్తోంది. ఉచిత విద్య, వైద్యం వంటి సదుపాయాలను కూడా కల్పిస్తోంది.

డీఎస్సీలో.. సర్టిఫికేట్లు

(5వ పేజీ తరువాయి)

గుంటూరు జీజీహెచ్ వైద్యుల పరిశీలనలో వెలుగుచూసింది. కొంతమంది అభ్యర్థులు 70 శాతానికిపైగా వినికిడి సమస్య ఉన్నట్లు సర్టిఫికెట్లు తెచ్చుకున్నారు. వారికి అసలు వినికిడి సమస్య లేదని వైద్యులు ధృవీకరించారు దీంతో వైకల్యం కోటాలో టీచర్ పోస్టుకు ఎంపికైన సదరు అభ్యర్థుల సర్టిఫికెట్లను పూర్తిస్థాయిలో విచారించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. మరికొందరు కంటి సమస్యలు ఉన్నట్లు చూపి ఉద్యోగాలు పొందేందుకు ప్రయత్నించగా ప్రభుత్వ ఆస్పత్రిలో సామర్థ్య పరీక్షల్లో బోగస్ అని తేలింది. ఈ బోగస్ సర్టిఫికెట్ల విషయాలను రాష్ట్రస్థాయి అధికారులకు జిల్లా అధికారులు సమాచారం ఇచ్చారు.

పేదల ఇళ్ల నిర్మాణాలకు రుణాల మంజూరులో

బ్యాంకుల వెనకడుగు

● **3,802 మంది పొదుపు సంఘాల మహిళల అర్జీలు**

● **కేవలం 19 మందికే శాంక్షన్**

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పేదల ఇళ్ల నిర్మాణాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావడం లేదు. లబ్ధిదారులు పొదుపు సంఘాల్లో ఉన్నప్పటికీ బ్యాంకర్లు రుణం మంజూరు చేయకుండా నాన్చుతున్నాయి. ఈ కారణంగా వేల ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. దీనిపై జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు బ్యాంకర్ల సమావేశంలో తరచుగా ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ ఆశించిన మేర ఫలితం కనిపించడం లేదు. మూడు రోజుల క్రితం పొదుపు సంఘాల సభ్యులు ఎంతమంది రుణాలు కోరుకొంటున్నారు, వాళ్లలో ఎంతమందికి రుణం ఇచ్చారు, ఇంకా ఎంతమంది అర్జీలు పెండింగ్‌లో ఉంచారనే వివరాలను బ్యాంకర్ల ద్వారా సేకరించగా కనీసం ఒక శాతం మందికి కూడా రుణాలు ఇవ్వలేదని తేలింది. ఎస్‌హెచ్‌జీలలోని 3,802 మంది సభ్యులు తమకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకొనేందుకు రుణ సదుపాయం కావాలని బ్యాంకులకు అర్జీలు సమర్పించారు. అయితే వీళ్లలో కేవలం 19 మందికే ఇప్పటివరకు రుణాలు శాంక్షన్ అయ్యాయి. ఇంకా 3,783 మందికి రూ. 22.30 కోట్లు రుణం ఇవ్వాల్సి ఉంది. దీనిపై బ్యాంకర్లు స్పందించకపోతుండటంతో ఆయా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై బ్యాంకర్ల విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. జిల్లాలో 73,962 మందికి ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరుకాగా, ఇప్పటివరకు కేవలం 18,776 మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా 55,186 పెండింగ్‌లో ఉన్నాయి. సెప్టెంబరు 15వ తేదీ నాటికి 11,049 ఇళ్లు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటివరకు 6,919 పూర్తి చేసి 63 శాతం పురోగతిని సాధించారు. తాడికొండ, తెనాలి, పొన్నూరులో పురోగతి చాలా తక్కువగా ఉంది. గుంటూరు తూర్పులో కేటాయించిన లక్ష్యం కంటే అదనంగానే ఇళ్ల నిర్మాణం జరిగాయి. కాగా, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు స్వయం సహాయక బృందాలలోని సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తోంది. అయితే ఈ విషయంలో జిల్లాలోని బ్యాంకులు ఏమాత్రం సహకరించడం లేదు.

2.2 కిలోల గంజాయి స్వాధీనం

మైనర్ సహా ఆరుగురి అరెస్టు

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : స్థానిక కేవీపీ కాలనీ పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న తండ్రీకొడుకులతో పాటు.. కొనుగోలు చేసేందుకు వచ్చిన ఓ మైనర్ సహ నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కొండా వెంకటప్పయ్య కాలనీకి చెందిన మందా ఆదాం, అతని కొడుకు దావీదు, రామిరెడ్డి నగర్‌కి చెందిన షేక్ ఇర్ఫాన్, శ్రీరామ్ నగర్‌కి చెందిన కటారి రాజశేఖర్, కొండా వెంకటప్పయ్య కాలనీకి చెందిన వెలివల ఇమ్మానియేల్, మరో మైనర్‌ను నగరంపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వెస్ట్ డీఎస్పీ అరవింద్ వివరాలు వెల్లడించారు. తండ్రీ కొడుకులు ఆదాం, దావీదు ఇతర ప్రాంతాల నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయించడం వృత్తిగా పెట్టుకున్నారన్నారు. ఇప్పటికే వీరిపై అనేక కేసులు ఉన్నాయని తెలిపారు. కేవీపీ కాలనీలో గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు ఎస్పీ సతీష్ కుమార్‌కు సమాచారం అందడంతో.. నగరంపాలెం సీఐ నజీర్ బేగ్, ఎస్ఐ రాంబాబు, సిబ్బందితో కలిసి జడ్పీ క్వార్టర్స్ వెనుక ఖాళీ స్థలంలో గంజాయి విక్రయిస్తున్న ఆదాం, దావీదులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వారి వద్ద గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చిన మైనర్ సహా నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ప్రతిభ చూపిన సీఐ నజీర్ బేగ్, ఎస్ఐ రాంబాబు, సిబ్బందిని డీఎస్పీ అరవింద్ అభినందించారు. రివార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న వెస్ట్ డీఎస్పీ అరవింద్, నగరం పాలెం సీఐ నజీర్ బేగ్ వెనుక పట్టుబడిన నిందితులు

విద్యార్థులు ఇష్టంగా చదివితే

అద్భుత ఫలితాలు

ఎన్ఈసీ ఓరియంటేషన్ డేలో ప్రముఖ నవలా రచయిత యండమూరి

నరసరావుపేట కల్చరల్, ఆగస్టు,30(ఆంధ్రజ్యోతి) విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ప్రముఖ నవలా రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. శనివారం నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓరియంటేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకొని, ఏకాగ్రత పెంచుకుంటే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని చెప్పారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా సవాలుగా స్వీకరించి పరిష్కరించుకోవాలన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి సాధనకు కృషి చేయాలని యండమూరి విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులు కళాశాలలోని అన్ని సౌకర్యాలను వినియోగించుకొని, ప్రముఖ సంస్థలలో ఉద్యోగాలను సంపాదించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. కళాశాల వైస్‌ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యకు సంబంధించి ప్లేస్‌మెంట్స్‌లోనూ అత్యాధునిక వసతులలోనూ తమ కళాశాల దేశంలోనే ఉన్నత స్థానంలో ఉందని చెప్పారు. కళాశాల సెక్రటరి రమేశ్ మాట్లాడుతూ, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ఓరియంటేషన్ డే సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌ను సన్మానిస్తున్న కాలేజీ యాజమాన్యం



విద్యార్థుల నృత్య ప్రదర్శన



యడ్లపల్లి సాంబశివరావు



ఆరుద్ర భూలక్ష్మి



జీ నాగేశ్వరరావు

జిల్లా నేతలకు పదవులు

ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్, స్వచ్ఛ ఆంధ్ర, ఫారెస్ట్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్లుగా యడ్లపల్లి, భూలక్ష్మి, నాగేశ్వరరావు

మంగళగిరి సిటీ, తాడికొండ, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన నాలుగు కార్పొరేషన్ల డైరెక్టర్లలో జిల్లా నేతలకు పదవులు లభించాయి. ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ డైరెక్టర్‌గా తాడికొండ నియోజకవర్గం మోతడక గ్రామానికి చెందిన యడ్లపల్లి సాంబశివరావు నియమితులు కాగా స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టరుగా మంగళగిరికి చెందిన ఆరుద్ర భూలక్ష్మి, ఏపీ ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టరుగా తాడేపల్లికి చెందిన జీ నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ ముగ్గురు నేతల నియామకాలకు సంబంధించి రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఈ సందర్భంగా ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ డైరెక్టర్‌గా ఎన్నికైన యడ్లపల్లి సాంబశివరావు మాట్లాడుతూ , పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు డైరెక్టర్ పదవి రావటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

జిల్లా క్రికెట్ అసోసియేషన్..

అధ్యక్ష, కార్యదర్శుల అరెస్టు, బెయిల్

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్‌లో నిధుల దుర్వినియోగం కేసులో అధ్యక్ష, కార్యదర్శులు రమణమూర్తి, రమేష్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు. శనివారం నిందితులకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 2022 నుంచి జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా పట్టాభిపురానికి చెందిన మాధవపెద్ది సత్యపూర్ణ వెంకట రమణమూర్తి, బ్రాడీపేటకు చెందిన దాసరి రమేష్ కుమార్ కొనసాగుతున్నారు. ఈ కమిటీ కాలపరిమితి ఈ ఏడాది జులైతో ముగియగా.. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో వీరే అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, కార్యదర్శులు ట్రెజరర్‌తో సంబంధం లేకుండానే గతేడాది జూలైలో రూ.18 లక్షలు నిధులు డ్రా చేసుకొని.. తప్పుడు బిల్లులు చూపి ఆ మొత్తం కాజేశారని ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు ఇటీవల అరండల్ పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

ఖాళీగా అంగన్వాడీ కేంద్రాలు

● **నలుగురైదుగురు పిల్లలు కూడా లేని వైనం**

ప్రత్తిపాడు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రాలు పిల్లలు లేక బోసిపోతున్నాయి. ఇప్పటికే ఎక్కువ కేంద్రాలలో ఇద్దరు, ముగ్గురు పిల్లలనే చూపుతూ కేంద్రాలను కొనసాగిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణా లోపమో.. మరే ఇతర కారణాలో తెలియదు కాని కొన్ని కేంద్రాలలో అసలు పిల్లలే కనిపించని పరిస్థితి నెలకొంది. శనివారం ప్రత్తిపాడు మండలంలోని పలు కేంద్రాలలో అసలు పిల్లలు లేకుండా ఖాళీగా కనిపించాయి. కోయవారిపాలెంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు లేకపోవడంతో టీచర్ ఒక్కరే ఖాళీగా కూర్చున్నారు. ఇదే పరిస్థితి నిమ్మగడ్డవారిపాలెంలో కూడా కనిపించింది. ఇక తిక్కిరెడ్డిపాలెంలోని ఓసీ ఏరియాలో ఉన్న సెంటర్‌లో ఇద్దరు చిన్నారులు ఉండగా.. అక్కడ వర్కర్ మాత్రమే కేంద్రంలో ఉన్నారు. అలాగే బొర్రావారిపాలెం అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌తో పాటు ఒక చిన్నారి మాత్రం ఉంది. ఇలా మండలంలో దాదాపు ఎక్కువ అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి రోజూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది.



పిల్లలు లేకుండా ఖాళీగా ఉన్న నిమ్మగడ్డవారిపాలెం అంగన్వాడీ కేంద్రం

ఎరువుల కొరతను నివారించాలి

పెదనందిపాడు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ఎరువుల కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘ జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకట శివరావు అన్నారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో శనివారం రైతు సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో ఎరువుల కొరత ఎక్కువగా ఉందని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వమే ఈ కొరతను నివారించి రైతులను బ్లాక్ మార్కెట్‌లకు వెళ్లకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి

కాకుమాను, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): తరగతి గదుల్లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈవో కెన్నడీ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల పరిధిలోని కాకుమాను క్లస్టర్ ఎంపీపీ, ఎంపీయుపీ, జడ్పీ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన సూచనలు చేశారు.

హెచ్‌ఐవీపై అప్రమత్తంగా ఉండాలి

వట్టిచెరుకూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): హెచ్ ఐ వీపై యువత అప్రమత్తం గా ఉండాలని డీఆర్‌పీ ఎం వాసుదేవరావు సూచించారు. మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం విద్యార్థులకు హెచ్‌ఐవీ, ఎయిడ్స్ మారక ద్రవ్యాలపై లింకు వర్కర్స్ స్కీమ్ ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వాసుదేవరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే అప్పారావు, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ పీవో సుబ్బారావు, సిబ్బంది, జోనల్ సూపర్‌వైజర్ బీ నాగేశ్వరరావు, లింకు వర్కర్ కే రాణి పాల్గొన్నారు.

రేపటి నుంచి యోగా శిక్షణ శిబిరం

మంగళగిరి సిటీ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): శ్రీగీతా యోగా ఆరోగ్య సేవాకేంద్రం ఆధ్వ ర్యంలో సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి 230వ ఉచిత యోగా శిక్షణ శిబిరం ప్రారంభమ వుతుందని ప్రధాన యోగాచార్యులు పంచుమర్తి సత్యనారాయణ గురుజీ తెలిపారు. మంగళగిరి తెనాలి రోడ్డులోని శ్రీ మార్కండేయ పద్మశాలీయ కల్యాణ మండపంలో 15 రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆధ్యాత్మిక విషయాలు, ఆరోగ్య నియమాలను బోధిస్తారని, మంగళగిరి ప్రాంత ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వట్టిచెరుకూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ క్షమారాణి పిలుపునిచ్చారు. వట్టిచెరుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీలో శనివా రం జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్సీ, ఎస్టీ, చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి తహసీల్దార్ ముఖ్యఅతిథి గా హాజరై చట్టాలపై అవగాహన కల్పించారు. డీటీ దరియావలి, ఆర్ఐ పార్వతీశం, వీఆర్‌వో కోటేశ్వరరావు, పోలీసులు పాల్గొన్నారు.

కృష్ణా జిల్లాకు వంగవీటి రంగా పేరు పెట్టాలని వినతి

తాడేపల్లి టౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలని కోరుతూ శనివారం తాడేపల్లిలోని వారధి సమీపంలో ఉన్న ఎమ్మెల్సీ సో ము వీర్రాజు నివాసంలో ప్రజా కాపునాడు సంక్షేమ సంఘ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగా పేరును కృష్ణా జిల్లాకు, లేదా విజయవాడ కేంద్రంగా ఉండేలా నూతన జిల్లాకు పేరు పెట్టాలని కోరారు. ఆయన మాట్లాడుతూ రంగా వంటి మహోన్నత వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా గౌరవిస్తుందని, కృష్ణా జిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టే విధంగా కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

బ్రహ్మాచారికి పీహెచ్‌డీ ప్రదానం



బ్రహ్మాచారిని అభినందిస్తున్న కేఎల్‌యూ రిజిస్ట్రార్ సుబ్బారావు

తాడేపల్లి (వడ్డేశ్వరం), ఆగస్టు 30 (ఆంధ్ర జ్యోతి): భవన నిర్మాణాల్లో ఖర్చు లను తగ్గిస్తూ ఎక్కువ కాలం మనగలిగే విధంగా కాంక్రీటును తయారు చేయడంలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ పరిశోధనా విద్యార్థి కన్నెగంటి జ్యోతిష్య బ్రహ్మాచారి విజయం సాధించారు. ఈ పరిశోధనలో విజయం సాధించినందుకుగాను కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ శనివారం ఆయనకు పీహెచ్‌డీ ప్రదానం చేసింది. ఈ పరిశోధన సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్లు రంగారావు, కామేశ్వరరావుల మార్గదర్శకత్వంలో పూర్తయింది. ఈ సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్‌లోని కాంక్రీట్ తయారీలోని మార్పుల గురించి ఆయన చేసిన విశే ష కృషిని అభినందిస్తూ కేఎల్‌యూ రిజిస్ట్రార్ సుబ్బారావు పీహెచ్‌డీని ప్రదానం చేశారు.

స్వర్ణ పంచాయతీతో ప్రజలకు మేలు

● డీఎల్‌పీవో కే శ్రీనివాసరావు

ఫిరంగిపురం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): స్వర్ణ పం చాయతీల ద్వారా పంచాయతీలకు, ప్రజలకు మేలు కలుగుతుందని డీఎల్‌పీవో కే శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఫిరంగిపురం పంచాయతీలో జరుగుతున్న స్వర్ణ పంచాయతీ స్వమిత్వ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీలు డిజిటలైజేషన్ కావటం వల్ల ఆన్‌లైన్‌లో ఇంటి పన్నులు కట్టవచ్చన్నారు. మండల అధికారుల నుంచి పంచాయతీరాజ్ కమిషనర్ వరకు అన్ని గ్రామ పం చాయతీ వివరాలన్నీ సులభంగా వివరంగా తెలుసుకోవచ్చు న్నారు. గ్రామాల్లో ప్రజలు స్వర్ణ పంచాయతీ, స్వమిత్వ కార్యక్రమాలకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడాబాబు, ఈవో కిషోర్‌బాబు, సూర్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాలు జరిగే మూడు ప్రాంతాల గుర్తింపు

● పరిశీలించిన ఏఎస్పీ రమణమూర్తి



పేరేచర్ల జంక్షన్‌లో అధికారులకు సూచనలిస్తున్న ఏఎస్పీ రమణమూర్తి

మేడికొండూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): గుంటూరు-సత్తెనపల్లి రహదారిలో తరచు ప్రమాదాలు జరిగే మూడు ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంతాలను గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ రమణమూర్తి శనివారం పరిశీలించారు. పోలీసు, రవాణా, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సంయుక్తంగా ప్రమాదాలు జరిగే (బ్లాక్ స్పాట్స్) ప్రాంతాలను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మేడికొండూరు గ్రామ సమీపంలోని ఈద్గా వద్ద, పేరేచర్ల జంక్షన్‌లోను, గుంటూరు నగర సరిహద్దు కైలాసగిరి రోడ్డు వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్టు నిర్ధారించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఏఎస్పీ రమణమూర్తి ఇతర అధికారులతో మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు జీబ్రా లైనులు వేయడం, సిగ్నల్ లైట్లు నిరంతరం పనిచేసేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో డీపీఆర్‌టీ సీఐ బిలాలుద్దీన్, రవాణాశాఖాధికారి సౌజన్య, రోడ్లు భవనాల శాఖ ఏఈ, మేడికొండూరు సీఐ నాగూర్ మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా వినాయకుని నిమజ్జనం

కుంచనపల్లిలో లక్షా 43వేల 116కు లడ్డు కైవసం



కుంచనపల్లి బాలగణేష్ యూత్ లడ్డు వేలంపాట దృశ్యం



పెదనందిపాడు: నిమజ్జనానికి తరలి వెళుతున్న గణనాథుడు

తాడేపల్లి(కుంచనపల్లి), ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): గణేష్ ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన శనివారం ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి బాలగణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని 11 కేజీల లడ్డు వేలంపాటలో గ్రామానికి చెందిన కాజ దుర్గా ప్రసాద్ లక్షా 43వేల 116లకు చేజిక్కించుకున్నారు. అనంతరం యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి ఊరేగింపు మేళ తాళాలతో భక్తి పాటలతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం తాడేపల్లి మండల నాయకుడు కాజ వెంకటేశ్వరరావు, తవ్వా లక్ష్మి వెంకట రమణారావు, కాజ కాశీ, రాంబాబు, సిద్దు, సంపత్, అఖిల్, శివరాం, గోపి మహేశ్వరరెడ్డి, శివరామిరెడ్డి, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

● తాడేపల్లి బైపాస్ రోడ్డులోని నారా లోకేశ్ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం రాత్రి ఏపీ నాటక అకాడమి ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, హంస అవార్డు గ్రహీత కళారత్న పోషకులు కోమటి జయరాం, ప్రాతూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు అరవపల్లి శ్రీనివాస్ కోగంటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గణనాథునికి పూజలు నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

● తాడేపల్లి టౌన్: వీసా విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్ సెంటర్ 2వ రోడ్డులో 3500 మందికి అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వినాయకుడిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

● పెదనందిపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనాలకు కోలాహల వాతావరణంలో తరలించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. మండల పరిధిలోని నాగులపాడులో గొల్లపూడి నాగేశ్వరరావు కుమారులు యుగంధర్‌నాగసాయి, రామకృష్ణతేజలు రు.35,555కు వేలంపాటలో దక్కించుకున్నారు.

● కాకుమాను: కాకుమానులో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. అప్పాపురంలో కొమ్మమూరు కాలువలో నిమజ్జనం చేశారు.

కాపీయిస్ట్ నాగరాజకుమార్ ఉద్యోగ విరమణ

మంగళగిరి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి న్యాయస్థానంలో కాపీయిస్టుగా పని చేస్తున్న డీవీఆర్ నాగరాజకుమార్ ఉద్యగ విరమణ చేశారు. ఈ సందర్భాన్ని పురస్క రించుకని మంగళగిరి న్యాయవాదుల గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో శనివారం నాగ రాజ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఉయ్యా రు ధర్మారెడ్డి, కార్యదర్శి కట్టెపోగు ముత్తయ్య, ఉపాధ్యక్షుడు వల్లభాపురం పిచ్చియ్య, సహాయ కార్యదర్శి అమ్మిరెడ్డి శ్రీనివాసరావు, కోశాధికారి దామర్ల చిరంజీవి, ముట్టుకొయ్య సుబ్బారావు, వంశీ, మంచికలపూడి అంజలి తదితరులు పాల్గొన్నారు.

పిచ్చిరెడ్డికి చేనేత నాయకులు సత్కారం

మంగళగిరి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గాదె పిచ్చిరెడ్డిని టీడీపీ చేనేత నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతంలో వున్న చేనేత సొసైటీలకు గ్రేడ్ (బీ) సభ్యత్వం వున్న దృష్ట్యా సొసైటీలకు జీడీసీసీ బ్యాంకు ద్వారా సహకారం అందించాలని పిచ్చిరెడ్డిని కోరారు. కార్యక్రమంలో మంగళగిరి శివాలయం ధర్మకర్త జంజనం వెంకట సుబ్బారావు, వంగర లక్ష్మయ్య, నందం బాబూరావు, పొన్నగంటి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి మృతదేహం కోసం గాలింపు

వట్టిచెరుకూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతవరప్పాడు గ్రామంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కనే ఉన్న రజక చెరువులో గుర్తు తెలియని యువకుడు(24) చెరువులో దూకి కన్పించకుండా పోయిన ఘటన శనివారం ఉదయం జరిగింది. గ్రామ వీఆర్‌ఏ రమణ గ్రామస్థుల సమాచారంతో ఇన్‌చార్జ్ వీఆర్‌వో ఎన్ గిరిధర్ ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులకు, గ్రామ సర్పంచ్ కి సమాచారం ఇచ్చారు. తక్షణమే స్పందించిన గ్రామసర్పంచ్ దారా వెంకట్రా వు, ఉప సర్పంచ్ యర్రగుంట్ల శేఖర్‌బాబు ఘటనా స్థలానికి చేరకొని ట్రైనీ ఎస్ఐ సీహెచ్ వెంకటసాయికుమార్‌తో కలసి స్థానిక ఈతగాళ్లతో వెతికించా రు. చెరువు లోతుగా ఉండటంతో అతన్ని వెలికి తీసేందుకు చేస్తున్న ప్రయ త్నం విఫలమైంది. అతన్ని వెతికేందుకు వచ్చిన స్థానిక ఎస్టీ యువకులు అతన్ని మేము చూశామని, బాష మనది కాదని, 22 నుంచి 23 సంవత్సరాల వయస్సు ఉంటుందని వారు చెప్పారు. మృతదేహాన్ని గాలించేందుకు రెవెన్యూ, పోలీసు యంత్రాంగం గాలిస్తుంది.



విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సంజయ్ తదితరులు

యూనివర్సల్ కళాశాలలో హ్యాకథాన్

మేడికొండూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): మేడికొండూరు సమీపంలోని ఎస్‌ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయిలో నాసా ఇంటర్నేషనల్ స్పేస్ యాప్స్ ఛాలెంజర్స్ 24 గంటల హ్యాకథాన్ కార్యక్రమం శనివారం ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ చెప్పారు. ఈ కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమై ఆదివారం పది గంటల వరకు జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజయ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న సృజనాత్మ కతను, నైపుణ్యాన్ని వెలికి తీయాలన్న ఉద్దేశంతో తమ కళాశాలలో శిక్షణ అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమ నిర్వహకులు సైదయ్య, హైదరాబాదుకు చెందిన ఎస్‌యూఎంవీఎస్ సంస్థ ఎండీసాయికిరణ్‌లు ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ కోట శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి, డేటా సైన్స్ హెచ్‌వోడీ భవాని, ఏఐఎంఎల్ హెచ్‌వోడీ రాము, కో కన్వీనర్ కోటేశ్వర రావు, కళాశాల ఏవో బండారు సీతారామయ్య తదితరులతో పాటు బోధనేత ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్‌బాబు హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థు లను ప్రశంసించారు.

కంతేరులో జలజీవన్ మిషన్ పనుల పరిశీలన



సభలో మాట్లాడుతున్న వాసిరెడ్డి జయరామయ్య

తాడికొండ(కంతేరు), ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం ఇంటింటికి నీటి కుళాయి కనెక్షన్ల కోసం కంతేరు గ్రామానికి రూ.2.40 కోట్లు నిధులు మం జూరు చేశారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామంలో వాటర్ పైపు లైన్లు, కుళాయి కనెక్షన్లు, తదితర పనులపై జలజీవన్ మిషన్ పథకం సెంట్రల్ టీమ్ శనివారం గ్రామంలో పర్యటించింది. దీనిలో భాగంగా కంతేరు పంచా యతీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా కంతేరు సొసైటీ చైర్మన్ వాసిరెడ్డి జయరామయ్య మాట్లాడుతూ కంతేరుకు శాశ్వతంగా నీటి కొరతను తీర్చాలన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ నోడల్ ఆఫీసర్ శిష్య పాల్‌సేతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ కళ్యాణ్‌చక్రవర్తి, డీఈఈ రామకృష్ణరావు, ఏఈ నాగ శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయం చూపాలి

మంగళగిరి సిటీ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రారంభించిన నేపథ్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపాలని, వాహన మిత్ర రూ.25 వేలు ఇవ్వాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నన్నపనేని శివాజీ డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం మంగళగిరి అంబేడ్కర్ సెంటరులో నిరసన వ్యక్తం చేశారు. శివాజీ మాట్లాడుతూ రాష్ట్రం లో సుమారు పదిలక్షల మంది ఆటో డ్రైవర్లు స్వయం ఉపాధి పొందుతున్నారని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేయడంతో ఆటో కార్మికులకు బాడుగలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూ నియన్, సీఐటీయూ నేతలు తన్నీరు శ్రీరాములు, ఎం.బాలాజీ, ఘట్టం నవీన్, వై ఏడు కొండలు, ఆర్.హనుమంతరావు, వి.విజయ్ కుమార్, బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం బ్యారేజి వద్ద కొనసాగుతున్న వరద ఉధృతి



ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

తాడేపల్లి టౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు కీసర, మున్నేరు, వెలగలేరు, తదితర ప్రధాన వాగుల నుంచి శనివారం 2లక్షల 99 వేల 330 క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోగా నమోదైనట్లు ఇరిగేషన్ జేఈ రాజేశ్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగువకు 2 లక్షల 86 వేల 900 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే తూర్పు డెల్టా కాలువకు 7 వేల 917 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 4 వేల 513 క్యూసెక్కులు వదులుతుండగా గుంటూరు చానల్‌కు నీటి విడుదలను నిలిపివేశారు.

ఏకగ్రీవంగా టీడీపీ గ్రామ అధ్యక్షుడి ఎన్నిక



తాడికొండ అధ్యక్ష, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎన్నికైన వారిని అభినందిస్తున్న రాజామాస్టారు, హనుమంతరావు

తాడికొండ, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ తాడికొండ గ్రామ అధ్యక్షుడిగా ఆలపాటి బాలయ్య చౌదరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీడీపీ రాష్ట్ర స్థాయి న్యాయకత్వ శిక్షణకేంద్ర డైరెక్టర్ దాసరి రాజామాస్టారు, ఎడ్డూరి హనుమంతరావులు ప్రకటించారు. శనివారం తాడికొండలోని యర్ర చంద్ర మౌళి స్థలంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షడి ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ సీనియర్ నాయకులు దాసరి రాజామాస్టారు పాల్గొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆలపాటి బాలయ్యచౌదరి, కార్యనిర్వాహక కార్యదర్శి జానీసైదాను అభినందించారు. కార్యక్రమంలో సీని యర్ నాయకులు ఎడ్డూరి హనుమంతరావు, సొసైటీ చైర్మన్ గోగినేని శ్రీని వాసరావు, మాజీ ఎంపీపీ దమ్మాటి సీతామహలక్ష్మీ, మాజీ సర్పంచ్ నూతక్కి నవీన్‌కుమార్, మాజీసొసైటీ చైర్మన్ జష్ఫుద్దీన్, బీసీ మేదర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ధూళిపాళ్ల ఏసుబాబు, బీసీ సెల్ నాయకులు ముక్కెర శ్రీనివాస రావు, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గుంటూరు చానల్‌కు మరమ్మతులు నిర్వహించాలి

మంగళగిరి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): గుంటూరు చానల్‌లో గుర్రపు డెక్కను తొలగించి, కాలువ గట్లకు మరమ్మతులు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను శనివారం పరిశీలించారు. అప్పారావు మాట్లాడుతూ చినకాకాని సత్రం రోడ్డులో గతంలో కురిసిన వర్షాలకు గండి పడిం దని, దీన్ని తాత్కాలికంగా పూడ్చారని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాలకు దీనదయాళ్ నగర్ ఇళ్లలోకి వర్షపు నీళ్లు చేరడంతో వాటిని మళ్లించడం కోసం గండిని పెద్దదిగా చేశార ని తెలిపారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, శాశ్వత ప్రాతిపదికన వెంటనే కల్వర్టు నిర్మాణం చేపట్టి ముంపు సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని కోరారు. అనంతరం సచివాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు, నేతలు జీ.బాబూవరప్ర సాద్, గాదె మాధవరెడ్డి, బి.సత్యమారెడ్డి పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా యూరియా సరఫరా చేయాలి

● ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

తాడేపల్లి (వడ్డేశ్వరం), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా కేంద్రాల ద్వారా యూరియా సరఫరా చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద కౌలు, రైతు సంఘాల నాయకులు యూరియా కొరత పై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి కృష్ణ య్య అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభాకర్‌రెడ్డి మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం కృత్రిమంగా యూరియా కొరత సృష్టించి రైతులను ఇబ్బందుల పాలు చేసి కుట్రలు చేస్తుందన్నారు. వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లా డుతూ ప్రపంచంలోనే ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసే దేశాల్లో భారతదేశం ముందంజలో ఉందన్నారు. బీజేపీ ఆక్వా కల్చర్‌ను ప్రోత్స హించేందుకు యూరియా కొరత సృష్టిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం సీనియర్ నాయ కులు వై కేశవరావు, ఎం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో కౌలు, రైతు సంఘాల నాయకులు



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న టీడీపీ నాయకులు

సీఎం సహాయ నిధి పేదలకు వరం

● గుత్తికొండ ధనుంజయరావు

మంగళగిరి సిటీ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంగా మారిందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. మంగళగిరి పట్టణంలో సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను స్థానిక నేతలు శనివారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కుప్పురావు కాలనీకి చెంది న ఆకురాతి నాగరత్నంకు రూ.18 వేలు, వీవర్స్ కాలనీకి చెందిన పాలమర్తి ప్రవల్లికకు రూ.30,786లు, బ్యాంకు కాలనీకి చెందిన సయ్యద్ ముంతాజ్‌కు రూ.28,795 చొప్పున మంజూరయ్యాయి. తమకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేశ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, నేతలు పెదలక్ష్మయ్య, బట్టు చిదా నందశాస్త్రి, బట్టు వెంకటేశ్వరరావు, షేక్ కరీముల్లా, నాగూర్, జొన్నాదుల నాగమల్లేశ్వర రావు, గోలి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో హై టెన్షన్

● రెండు పార్టీల సానుభూతిపరుల మధ్య వాగ్వాదం

● పోలీసుల అనాలోచిత నిర్ణయమే కారణం

ప్రత్తిపాడు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా నిర్వహించే నిమజ్జన వేడుకలు ప్రత్తిపాడును హైఅలర్ట్ చేసింది. ప్రత్తిపాడు గ్రామంలో శనివారం వివిధ సామాజిక వర్గాలకు చెందిన 5 విగ్రహాల నిమజ్జనానికి పోలీసులు అనుమతి ఇచ్చారు. ఇందులో ప్రధానంగా తెలుగుదేశం, వైసీపీకి చెందిన రెండు విగ్రహాలు ఎదురుపడిన సమయంలో గ్రామంలో ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. రెడ్ల సంఘం నుంచి ఒక విగ్రహం, యాదవ సంఘం నుంచి ఒక విగ్రహం ఊరేగింపు జరుగుతుంది. ఈ రెండు విగ్రహాల వద్ద రెండు పార్టీలకు చెందిన వారు ఆయా రంగులతో కాగితాలు ఎగురవేస్తూ డీజే పాటలు పెట్టుకుని వెళుతున్నారు. ఈ క్రమంలో గుంటూరు సౌత్‌జోన్ డీఎస్పీ భానోదయతో పాటు ప్రత్తిపాడు ఎస్ఐ నరహరిలు రెండు విగ్రహాలు దాటించడానికి నానా తిప్పలు పడ్డారు. పోలీసులకు రెడ్ల సంఘం నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది. అయితే డీఎస్పీ భానోదయ బొమ్మలను ముందుకు కదిలించారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని ఒకే రోజు రెండు పార్టీలకు చెందిన సానుభూతిపరులకు చెందిన విగ్రహాలకు అనుమతులు ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. సుమారు ఒక అరగంట సేపు ప్రత్తిపాడులో హై టెన్షన్ నెలకొంది.

వెనిగళ్ల నాగేశ్వరమ్మకు ఘన నివాళి



నాగేశ్వరమ్మకు నివాళులర్పిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ రాజకుమారి, టీడీపీ నాయకులు, కుటుంబసభ్యులు

దుగ్గిరాల, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): కేంద్రమంత్రి వెనిగళ్ల సత్యనారాయణ సతీమణి నాగేశ్వరమ్మకు పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. నాగేశ్వరమ్మ సంస్మరణ కార్యక్రమం దుగ్గిరాలలో శనివారం నిర్వహించారు. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, పద్మశాలీ య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఎంపీపీ షేక్ జబీన్, దుగ్గిరాల యార్డుచైర్మన్ ఉన్నం ఝాన్సీరాణి, మంగళగిరియార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, వాసిరెడ్డి సులోచనాదేవి, వంశీకృష్ణ తదితరులు నాగేశ్వరమ్మ కుమా రుడు, మాజీ ఎంపీపీ శ్రీకృష్ణప్రసాద్‌ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మాజీచైర్మన్‌లు పాటిబండ్ల కృష్ణప్రసాద్, కొండూరు ముత్తయ్య, కేసం నేని శ్రీధర్, దుగ్గిరాల సొసైటీ చైర్మన్ పీ. హరిప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షు రాలు కేసంనేని శ్రీఅనిత, గూడూరు వెంకట్రావు, పొన్నం సాంబశివ రావు, తాళ్ల అశోక్, అంచే మారుతీవరప్రసాద్, న్యాయ వాది జన్ను శివరామ్, ఎంపీటీసీ పుతుంబాక సాయికృష్ణ, తాడిబోయిన రామస్వామి, డీసీ చైర్మన్ గోర్నెని అనిల్, మండల ఉపాధ్యక్షురాలు పసుపులేటి సాయిచైతన్య, జనసేన అధ్యక్షుడు పసు పులేటి శ్రీనివాసరావు, మాజీసర్పంచ్ నందిపాటి జోగారావు, యేళ్ల జయలక్ష్మి, యడ్ల సాయికృష్ణ, తోటకూర సీతారామయ్య, అరుణ్, గద్దె వాసు, నిజాముద్దీన్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శం



నిర్మలను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

తాడేపల్లి(చిర్రావూరు), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తి సమా జానికి ఆదర్శమని, అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసిన నిర్మల ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని తాడేపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యురాలు దండమూడి శైలజారాణి అన్నారు. తాడేపల్లి మండలం చిర్రావూరు జడ్పీ హైస్కూల్లో బయాలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పుట్టా నిర్మల ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో శుక్రవారం అభినందనసభ ఏర్పాటుచేశారు. మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు నిర్మలను ఘనంగా సన్మానించారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

ప్రణాళికాబద్ధంగా గ్రామాభివృద్ధికి కృషి

● ఎంపీపీ భీమవరపు పద్మావతి

కొల్లిపర, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ప్రణాళికా బద్ధంగా గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ అమలుపై ప్రజాప్రతినిధులకు, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులకు అధికారులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పద్మావతి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి కట్టుగా పని చేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.



ఎరువుల షాపులను తనిఖీ చేస్తున్న ఏవో శ్రీనివాసరెడ్డి

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

● ఏఓ శ్రీనివాసరెడ్డి

కొల్లిపర, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. శనివారం మున్నంగి, వల్లభాపురం, కొల్లిపర, తూములూరు, అత్తోట తదితర గ్రామాల్లో ఎరువుల షాపులను ఆయన తనిఖీ చేశారు. బిల్లులు, గోడౌన్‌లో ఉన్న స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు. నానో యూరియాని, డీఏపీని రైతులు అన్ని పంటలకు ఉపయోగించుకోవచ్చునని తెలియజేశారు.



మాట్లాడుతున్న ఏపీఎం రమాదేవి

రుణాలను సక్రమంగా చెల్లించాలి

● ఏపీఎం రమాదేవి

కొల్లిపర, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బ్యాంకు రుణాలను సక్రమంగా చెల్లించాలని డీఆర్‌డీఏ ఏపీఎం రమాదేవి అన్నారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో డ్వాక్రా మహిళలతో ఆమె సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డ్వాక్రా గ్రూపు సభ్యులు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే బ్యాంకు రుణాలను వినియోగించాలన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రతి నెలా సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీంతో సంఘాలు మరింత బలోపేతం అవడానికి అవకాశం ఉందన్నారు. సమావేశంలో సీసీలు విజయకుమార్, మధు, పూర్ణయ్య, ఎంఎస్ఏ సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ సేవలు గుర్తించాలని లేఖ



సిఫారసు లేఖతో మాజీ కౌన్సిలర్ రమేష్

తెనాలి అర్బన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందిస్తున్న మాజీ కౌన్సిలర్ గుమ్మడి రమేష్‌ను గుర్తించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సిఫార్సు చేస్తూ లేఖ రాశారని రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేటెడ్ పదవి లేదా పార్టీలో సముచిత స్థానం కల్పించాలని లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు.



మురళీకృష్ణ దంపతులను సన్మానిస్తున్న మాజీ సైనికులు

సైనికుల సంక్షేమానికి మురళీకృష్ణ కృషి

తెనాలి అర్బన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : సైనిక సంక్షేమానికి విశేష సేవలు అందిస్తున్నారని ప్రధాన కార్యదర్శి వేజండ్ల మురళీకృష్ణను సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వరప్రసాద్ అభినందించారు. నందులపేటలో శనివారం మురళీకృష్ణ, విజయలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు. విశ్రాంత సైనికుల సామాజిక, పెన్షన్‌పరమైన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించారని, సంఘం దృష్టికి కూడా తెచ్చారని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, బాబురావు, సుభాని, బ్రహ్మం, నాగభూషణం పాల్గొన్నారు.

షర్మిలను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

పొన్నూరుటౌన్, ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలరెడ్డిని శనివారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ విచ్చేసిన షర్మిలరెడ్డిని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ ఆధ్వర్యంలో కలిసి పొన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సాంబశివరావు, మెయున్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



షర్మిలను మర్యాదపూర్వకంగా కలిసిన దిలీప్

రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

● ఎమ్మెల్యే ధూళిపాళ్ల

పొన్నూరుటౌన్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): రైతులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని సాగు వ్యయం తగ్గించుకోవాలని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో శనివారం చేబ్రోలు మండలం శేకూరు గ్రామానికి చెందిన జీపీకే కిసాన్ డ్రోన్ సీహెచ్‌సీ గ్రూపునకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ వ్యవసాయ యంత్రీకరణను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రైతులకు సాగు వ్యయాన్ని తగ్గించుకునేందుకు యాంత్రికరణ పథకం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రూ. 9.80 లక్షల విలువైన డ్రోన్‌ను రైతులకు 80 శాతం రూ. 8.74 లక్షల రాయితీపై అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 800 గ్రామస్థాయి కిసాన్ సమాఖ్యలు ద్వారా రైతులకు డ్రోన్లు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



కిసాన్ డ్రోన్ అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్



లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

పొన్నూరుటౌన్, ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వైద్యసాయానికి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం పొన్నూరు, చేబ్రోలు మండలాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. పొన్నూరు పట్టణానికి చెందిన రేకపల్లి రవికాంత్ కు రూ. 1,54,079, అమీరిశెట్టి యక్షిత శివ సాయికి రూ. 58,758, పంచాక్షరి అనురాధకు రూ. 56,795, శ్రీరామ సుబ్బారావుకు రూ. 53,333, తాడికొండ సాంబశివరావుకు రూ. 41,136, గోవతోటి దిలీప్ కుమార్‌కు రూ .31,395, జరీనా మహమ్మద్ కు రూ. 30,028లు.. ఇలా పలువురు బాధితులకు నగదు చెక్కులు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి కమిషనర్ లక్ష్మీపతి కృషి

● ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలి అర్బన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : తెనాలి పట్టణ అభివృద్ధిలో కమిషనర్ లక్ష్మీపతిరావు పాత్ర ఎంతగానో ఉందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పదవి విరమణ చేయనున్న లక్ష్మీపతిరావు దంపతులను తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, పట్టణంలో పారిశుధ్య సమస్యను గాడిలో పెట్టారని, వర్షా కాలంలో రహదారుల ముంపు సమస్యకు పరిష్కారం చూపారని అభినందించారు. విశ్రాంత జీవితం సామాజిక సేవకు వినియోగించాలని, ఉద్యోగ అనుభవాలను పట్టణాభివృద్ధికి కేటాయించాలని కోరారు. మున్సిపల్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, మార్కెట్ యార్డు మాజీ చైర్ పర్సన్ తోటకూర వెంకటరమణరావు, మహ్మద్ ఖుద్దూస్, జొన్నాదుల మహేష్, ఈదర పూర్ణచంద్, సుంకర హరికృష్ణ, తహసీల్దార్ కెవి గోపాలకృష్ణ, మాదల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



కమిషనర్ లక్ష్మీపతిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి

కనుల పండగగా గణపతి ఉత్సవాలు

కొల్లిపర, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): మండలంలో వినాయక చవితి ఉత్సవాలు కనుల పండుగగా నిర్వహిస్తున్నారు. శనివారం వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, తూములూరు, అత్తోట, అత్తోటయాదవపాలెం, చక్రాయపాలెం తదితర గ్రామాల్లో గణనాథునికి అంగరంగ వైభవంగా భక్తులు పూజలు చేశారు. దావులూరులో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, టీడీపీ నాయకులు వినాయకుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపులో పాల్గొన్నారు. పలు గ్రామాల్లో కనకతప్పెట్లు, బాణ సంచా కాల్చుతూ గ్రామ పుర వీధుల్లో నిమజ్జన గణేషుని విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. కృష్ణా నదిలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.



దావులూరు ఊరేగింపులో ఎమ్మెల్సీ ఆలపాటి, నాయకులు

గణేషుని లడ్డూ వేలం

● రూ.2.30 లక్షలకు దక్కించుకున్న కృష్ణకిషోర్

తెనాలి అర్బన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా గణేషునికి నివేదించిన లడ్డూ రూ.2.30 లక్షలు పలికింది. స్థానిక బోసురోడ్డులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రథమ వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో స్వామికి అరకిలో వెండి పళ్లెంలో లడ్డూ నివేదించారు. శనివారం లడ్డూ వేలం పాట నిర్వహించగా పట్టణానికి చెందిన మాజేటి కృష్ణకిషోర్ రూ.2.30 లక్షలకు దక్కించుకున్నారు. నంబూరు నరేంద్ర, భాస్కరుని శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, సాధుప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. నందులపేటలో ప్రజ్ఞ రాజా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన చవితి పూజల్లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. పాలడుగు ప్రణీత్, లక్ష్మణ్, రమేష్, భార్గవ్, అభినయ్ తదితరులు ఉత్సవాలను పర్యవేక్షించారు. నందులపేట జైబాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు కుంకుమపూజ చేశారు. దొప్పలపూడి ప్రసాద్, మహిధర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రూ.2.30 లక్షలతో లడ్డూ దక్కించుకున్న కృష్ణకిషోర్



ఆరోపణలపై విచారణ జరుపుతున్న తహసీల్దార్ గోపాలకృష్ణ

దత్తతపై విజిలెన్స్ విచారణ జరిపించండి

తెనాలి, ఆగస్టు 30, (ఆంధ్రజ్యోతి): తనకు తెలియకుండా దత్తత పేరుతో ఒక మహిళకు ఫ్యామిలీ సర్టిఫికెట్ మంజూరు చేశారంటూ ఉమామహేశ్వరరావు అనే వ్యక్తి చేసిన ఫిర్యాదుపై శనివారం తహసీల్దారు సమక్షంలో విచారణ జరిగింది. ఫిర్యాదుదారుడు ఉమామహేశ్వరరావు, దత్తత తీసుకున్నారంటూ పత్రాలు తీసుకున్న సదరు మహిళ హాజరయ్యారు. విచారణలో ఇద్దరి వాదనలను తహసీల్దారు విన్నారు. చేబ్రోలు మండలం వేజండ్లకు చెందిన లక్ష్మీ నాగేంద్రం అనే మహిళను.. ఆమె మొదటి భర్త చనిపోవడంతో తాను 1991లో రెండో వివాహం చేసుకున్నానని ఉమామహేశ్వరరావు వివరించారు. 20 ఏళ్లు ఆమె వేజండ్లలోనే కలసి జీవించామని పేర్కొన్నారు. తన భార్య చనిపోయే ముందు వరకు ఎవరినీ దత్తత తీసుకున్న విషయమే చెప్పలేదన్నారు. ఆమె చనిపోయిన వెంటనే దత్త పుత్రిక ఎట్లా వచ్చిందని ప్రశ్నించారు. దీనిపై సదరు మహిళను ప్రశ్నిస్తే.. తనను దత్తత తీసుకున్న విషయం వాస్తవమని, అయితే అప్పట్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ లేదని చెప్పుకొచ్చింది. అందువల్లే కాగితాలు రాసుకున్నామని వివరించింది. రిజిస్ట్రేషన్ చట్టం 1956లోనే వచ్చిందని, వారు చెబుతున్న మాటలు అవాస్తవమంటూ ఉమామహేశ్వరరావు తరఫు న్యాయవాది వాదించారు. దీంతో తన దగ్గరున్న పత్రాలను ఆమె తహసీల్దార్‌కు అందించారు. నకిలీ దత్తత పత్రాల గుట్టు తేలాలంటే అప్పటి ఇన్‌చార్జి తహసీల్దార్‌పైన విజిలెన్స్ విచారణకు డిమాండ్ చేసినట్లు న్యాయవాది తెలిపారు. దీనిపై తహసీల్దార్ గోపాలకృష్ణను వివరణ కోరగా.. ఈ అంశంపై విచారణ కొనసాగుతోందన్నారు. అప్పట్లో సదరు మహిళకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు వారు ఆరోపిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ కొన్ని ఇబ్బందుల కారణంగా విచారణకు హాజరు కాలేకపోయారనానరు. ఏ ఆధారాలు లేకుండా సర్టిఫికెట్‌లు ఇవ్వటం జరగదని, గత తహసీల్దార్‌పై వారి ఆరోపణ సరికాదన్నారు. విచారణలో వారి అనుమానాలు కూడా నివృత్తి అవుతాయన్నారు.

కేపీహెచ్‌బీలో రామకృష్ణారెడ్డిది ఆత్మహత్యేనా?

● 24 గంటల తర్వాత భార్య ద్వారా వెలుగులోకి..!

హైదరాబాద్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో కేపీహెచ్‌బీలో రామకృష్ణారెడ్డి, రమ్యకృష్ణ దంపతుల ఆత్మహత్యాయత్నం స్థానికంగా కలకలం రేపింది. భార్య భర్తను కత్తితో పొడిచిన ఘటనలో భర్త చనిపోయిన 24 గంటల తర్వాత భార్య వెలుగులోకి తెచ్చిన ఘటన కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా ఈర్లపాలేనికి చెందిన రామకృష్ణారెడ్డి (45), రమ్యకృష్ణ (38) రెండేళ్లుగా కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని హెచ్ఐజీ-193 ఏఎంఆర్ రెసిడెన్సీ జీ-2లో అద్దెకు ఉంటున్నారు. వీరు గతంలో రెస్టారెంట్, ఇతరత్రా వ్యాపారాలు చేయగా వాటిల్లో తీవ్ర నష్టాలు చవిచూశాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల నుంచి హేళనగా చూడటం, అప్పులు కుప్పలుగా పేరుకుపోవడంతో పదేపదే డబ్బుల కోసం ఇంటికి రావడాన్ని వారు తట్టుకోలేకపోయారు. ఆమె గృహిణి కాగా.. అతను మాత్రం ఓ యూట్యూబ్ చానల్‌లో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29న ఉదయం కత్తితో భర్త పొడవమంటే పొడిచానని, ఆ తర్వాత తానూ చనిపోదామనుకుని.. గాట్లు పెట్టుకున్నా.. కోసుకున్నా చావడానికి తనకు ధైర్యం చాలలేదు అని పోలీసులకు ఆమె చెప్పినట్లు తెలిసింది. భర్త చనిపోయిన తర్వాత రోజంతా ఆమె ఇంట్లోనే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నాలుగు రోజుల నుంచే ఇద్దరూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. చిన్నచిన్న కత్తి గాట్లు పొడుచుకున్నట్లు పోలీసులకు ఇచ్చిన వాగ్మూలంలో ఆమె వివరిచారు. తీరా చూస్తే ఈ నెల 30న అంటే ఘటన జరిగిన 24 గంటల తర్వాత బంధువులు, ఇంటి యజమాని, డయల్ 100కు ఆమె సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. అక్కడి ఘటనను చూసిన పోలీసులకు కాసేపు ఏమి అర్థం కాలేదు. పడక గదిలో భర్త మృతదేహం.. హాల్‌లో భార్య ఉండగా పోలీసులు ఆమె నుంచి సాధ్యమైనంత మేరకు వివరాలు రాబట్టే ప్రయత్నం చేశారు. తానే కత్తితో పొడిచానని.. రక్తస్రావం అయి భర్త చనిపోయాడని ఆమె పోలీసులకు చెప్పింది. భర్త మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురికీ తరలించగా.. ఆమెను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చేర్పించారు. వీరికి 2007లో వివాహం కాగా.. సంతానం కలగలేదు. రామకృష్ణారెడ్డిది హత్య కాదు.. వారు అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలో భాగంగానే ఆమె కత్తితో పొడిచి తాను పొడుచుకున్నట్లు కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి తెలిపారు. ఆమె చెప్పినట్లు కత్తితో ఆమె పొడిచిందా ? బయటి వ్యక్తుల ప్రమేయం ఏమైనా ఉందా ? అన్న కోణంలో పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించారు. అప్పులు చెల్లించమని వారి ఇంటికి ఎవరు పడితే వారు వస్తున్నట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఆత్మహత్య చేసుకోవడానికి ఒక కత్తితో పొడుచుకుని చనిపోవాలని నిర్ణయించుకోవడం ఏంటి ? భర్త చనిపోయిన విషయాన్ని భార్య వెంటనే ఎందుకు బయటకు రానివ్వకుండా దాచడం ఏంటి ? ఈ తరహాలో కూడా ఆత్మహత్యలు చేసుకుంటారా అని స్థానికంగా చర్చ జరుగుతోంది. క్లూస్ టీం, పోస్టుమార్టం నివేదిక, రమ్యకృష్ణ నుంచి పూర్తి వివరాలు వస్తేనే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.



రామకృష్ణారెడ్డి (ఫైల్‌ఫొటో)



గుండవరంలో చవితి మండపంలో సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తున్న చిన్నారులతో ఎస్పీ సతీష్ కుమార్

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు

● ఎస్పీ సతీష్ కుమార్

పొన్నూరుటౌన్ (చేబ్రోలు), ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి చేబ్రోలు మండలం గుండవరం, గొడవర్రు గ్రామాల్లో వినాయక మండపాలను ఆయన సందర్శించారు. మండపాల వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఎటువంటి వివాదాలు లేకుండా జాగ్రత్త వహించాలని ఉత్సవ నిర్వాహకులను ఆదేశించారు. వినాయక నిమజ్జనాలు ఊరేగింపులను ముందుగానే నిర్వాహకులు స్థానిక పోలీసులకు తెలియజేసి బందోబస్తు ఏర్పాటు చేయడానికి సహకారం అందించాలని సూచించారు.



అవగాహన కల్పిస్తున్న అధ్యక్షుడు బాజీ సాహెబ్

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

పొన్నూరుటౌన్, ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్ అన్నారు. మండల న్యాయ సేవా కేంద్రం అధ్వర్యంలో శనివారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో న్యాయ చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. మండల న్యాయ సేవా కేంద్రం చైర్మన్, మెజిస్ట్రేట్ ఏకా పవన్ కుమార్ ఆదేశాలతో విద్యార్థులకు న్యాయవాదులు చట్టాలపై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 13న స్థానిక సివిల్ కోర్టులో జరిగే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదులు మగ్బుల్ బేగ్, కేసన సతీష్, పారా లీగల్ వాలంటీర్ తాజ్ బేగ్, ప్రిన్సిపల్ షేక్ ముజీర్ పాల్గొన్నారు.

తెనాలి జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా హరికిషన్



హరికిషన్‌ను అభినందిస్తున్న సిబ్బంది, రామలింగాచారి తదితరులు

తెనాలి అర్బన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా మాదినేని హరికిషన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేస్తున్న ఆయన పదోన్నతిపై తెనాలి వచ్చారు. సబ్ రిజిస్ట్రార్-1 కె.బుజ్జిబాబు, సిబ్బంది, దస్తావేజు లేఖరులు వజ్జాల రామలింగాచారి, పేరయ్య, నాగేశ్వరరావు, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.

లేరీ సాయం మరువలేనిది

తెనాలి అర్బన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : సమాజ సేవ కార్యక్రమాలకు కెనడా దేశస్థులు లేరీ అందించిన సాయం మరువలేనిదని సినీ దర్శకుడు దిలీప్ రాజా పేర్కొన్నారు. సుల్తానాబాద్ రత్నా ఫార్చ్యున్ కల్యాణ మండపంలో శనివారం సేవ పరాయణుడు లేరీ జ్ఞాపకార్థం కూడిక నిర్వహించారు. ఆయన భార్య డెబోరాతో కలిసి పేదల కోసం ఎన్నో కార్యక్రమాలకు సాయం ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. పలువురు పాస్టర్లకు ఆయన పేరిట దుస్తులు పంపిణీ చేశారు. భాగ్యరాజు, సురేష్‌బాబు, జక్రయ్య పాల్గొన్నారు.

నేడు సీనియర్ సిటిజన్స్ సమావేశం

తెనాలి అర్బన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : సీనియర్ సిటిజన్స్ సమావేశం ఆదివారం కవిరాజా పార్కులో జరుగుతుందని అధ్యక్షుడు మొవ్వా సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వృద్ధాప్యం-అనారోగ్యం అనే అంశంపై ప్రముఖ వైద్యులు ఆలపాటి కృష్ణసందీప్, సీనియర్ సిటిజన్స్‌కు వైద్య సలహాలు అందిస్తారని చెప్పారు.